Prajalakshyam Telugu Daily
ప్రజాలక్ష్యం
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : గోలి సమ్మిరెడ్డి

సంపుటి: 17 | సంచిక: 18 | కరీంనగర్ | శుక్రవారం 12 జూన్ 2026 | పేజీలు: 12 | వెల: 2.00

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11 :తెలంగాణ ఇంటర్ బోర్డు.. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలపై విద్యార్థులకు కీలక అప్‌డేట్ ఇచ్చింది. తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇంటర్ మొదటి, రెండో సంవత్సర అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేసింది. జనరల్, ఒకేషనల్ కోర్సుల విద్యార్థుల మార్కుల మెమోలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు పేర్కొంది. విద్యార్థులు తమ ఫలితాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా చెక్ చేసుకోవచ్చు. మే 13 నుంచి 21 వరకు నిర్వహించిన సప్లిమెంటరీ పరీక్షలకు

11 లో

## గాంధీభవన్ చేరుకున్న కామారెడ్డి పంచాయితీ


### - క్రమశిక్షణ కమిటీ ముందు హాజరైన చంద్రశేఖర్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11 :కామారెడ్డి పంచాయితీ మరోసారి గాంధీభవన్‌కు చేరింది.గురువారం పార్టీ నేత చంద్రశేఖర్ రెడ్డి క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చారు. సీనియర్ నేత షబ్బీర్ అలీ వల్లనే కామారెడ్డిలో 20 ఏళ్లుగా పార్టీ గెలవడం లేదని చెప్పారు. గత 20 రోజులుగా కామారెడ్డి పంచాయితీ.. కాంగ్రెస్ పార్టీలో హైటెన్షన్ వాతావరణాన్ని నెలకొల్పింది. సీనియర్ నేత షబ్బీర్ అలీ, జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి మధ్య వివాదం

11 లో





# దేశాభివృద్ధికి విద్య,వైద్యమే బలమైన పునాది

- విద్య,వైద్యంతోనే వికసిత్ భారత్-2047 లక్ష్యం సాధ్యం
- వెనకబాటు నిర్మూలనకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణం
- సామాజిక వెనకబాటుకు విద్యలేమి కారణంగా తేలింది
- తెలంగాణ అభివృద్ధి నమూనాపై ప్రత్యేకంగా ప్రస్తావన
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ ప్రసంగం
- తెలంణాకు ఐఐఎం అసవరాన్ని గుర్తించాలని వినతి
- ప్రధాని మోడీతో ప్రత్యేక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, జూన్ 11 : దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం

11 లో

# ఫ్యూచర్ సిటీని వంద శాతం రద్దు చేస్తాం

- అక్కడి భూములు ఫార్మా కోసం సేకరించాం
- వాటిని మార్పు చేస్తే చట్టం ఒప్పుకోదు
- జర్నలిస్టులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వాలి
- మీనాక్షనటరాజన్‌కు తెలంగాణ కాంగ్రెస్ వెన్నుపోటు
- వందకోట్ల ప్రజాధనంతో సిఎం సొంతిల్లు నిర్మాణం
-మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శలు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11 : ఫ్యూచర్ సిటీని వందకు వంద శాతం బీఆర్ఎస్ రద్దు చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.70వేల కోట్ల ఫార్మా పెట్టుబడులు పోయాయన్నారు. ఫార్మా సిటీ రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. భూములు ఫార్మాకు కాకుండా మార్పులు చేస్తే చట్టం అంగీకరించదన్నారు. ఫార్మాసిటీ కోసం తాను కూడా 17 ఎకరాల భూమి ఇచ్చాను. ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడితే ఊరుకుంటామా అని అన్నారు. ఇప్పటికే పలువురు రైతులు ఈ భూములపై కేసులు వేశారు. జర్నలిస్టులపై ప్రేమ ఉంటే వివాదాలు లేని భూములు ఇవ్వొచ్చు కదా అన్నారు. . ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా మేం వ్యతిరేకించం. పాత భూములనే వారికి ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు

11 లో



# అద్దె భవనాలకు ఇక స్వస్తి

- ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు
- ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,జూన్11 : రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం సచివాల

11 లో

# నామినేషన్ తిరస్కరణ వ్యవహారం

- సుప్రీం కోర్టులో మీనాక్ష నటరాజన్ పిటిషన్
- నేడు విచారణ చేస్తామని చెప్పిన సుప్రీం

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, జూన్ 11 : మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైన క్రమంలో.. ఈ అంశంపై తక్షణమే విచారణ చేపట్టాలని మీనాక్షి గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. మీనాక్షీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. తప్పుడు రీతిలో మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. కానీ రాజ్యసభ ఎన్నిక ప్రక్రియ ముగిసిన తర్వాతే ఎలక్షన్ పిటీషన్ నమోదు చేయాలని మీనాక్షికి సుప్రీంకోర్టు చెప్పినట్లు తెలుస్తోంది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌తో కూడిన ధర్మా

11 లో

### రైతు డిస్కం పేరుతో

# ఉచిత విద్యుత్‌కు మంగళం



- ధాన్యం సేకరణలో తీవ్ర నిర్లక్ష్యంగా ప్రభుత్వం
- తరుగు, రవాణా పేరుతో రైతుల నుంచి 1200 కోట్లు దోపిడీ
- రైతు పక్షాన తెలంగాణ రక్షణ సేన పోరాటం
- నల్లగొండలో రైతు రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నల్గొండ, జూన్ 11 : తరుగు, రవాణా పేరుతో రైతుల వద్ద నుంచి రూ.1200 కోట్లు కప్పం కట్టించుకున్న సిగ్గు లేని ప్రభుత్వం ఇదంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నల్గొండలో రైతు సమస్యలపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్ ఎత్తి వేసేందుకు కుట్ర జరుగుతుం దన్నారు.

11 లో

### మోడీ పాలనలో

# సామాన్యుల బతుకు దుర్భరం

- మీనాక్షినటరాజన్ పై తెలంగాణలో ఎక్కడా కేసు లేదు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, జూన్ 11 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో దేశంలో సామాన్యుడికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో బతుకుడే కష్టంగా మారింద న్నారు. నిత్యావసర ధరలు పెరుగుతూ పోతున్నా యని అన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసరాల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నా యని ధ్వజమెత్తారు.

11 లో

# ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

- భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు
- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సిద్దిపేట, జూన్ 11 : రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళు న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్

11 లో

# సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

- దొంగ ఓట్లు తొలగిస్తే భయపడాలా
- విపక్షాల తీరుపై మండిపడ్డ బిజెపి నేత రామచంద్రరావు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సిద్ధిపేట, జూన్11 : సర్ ప్రక్రియపై బురదజల్లడమే పనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నామయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. ఎందుకంత భయమో చెప్పాలన్నారు. దొం

11 లో



# రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

- మెట్రో ఫేజ్-2ను వెంటనే ఆమోదించాలి
- వివిధ ప్రాజెక్టులపై ప్రధానితో సిఎం చర్చలు
- ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, జూన్11 : తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని వివరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణ ప్రతిపాదనలను ఆమోదించాలని కూడా ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఫేజ్-2లో 7 కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు 38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్లు వివరించారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా

11 లో

# కవిత టిఆర్ఎస్ పార్టీకి చిక్కులు

### పార్టీ గుర్తింపుపై ఇసికి అభ్యంతరాలు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 11 : ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' టిఆర్ఎస్ పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవు తున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'టిఆర్ఎస్' అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీఐకి అధికారిక ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటనపై కూడా పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. టిఆర్ఎస్ పేరును కేటాయించడంపై దాదాపు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు

11 లో



# పంటల మార్పిడి, సేంద్రియ సాగుపై దృష్టి సారించాలి

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ములుగు (గోవిందరావుపేట), జూన్ 11 : రైతులందరూ పంటల మార్పిడి తో పాటు సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గురువారం గోవిందరావుపేట మండలం సోమలగడ్డ క్రాస్ వద్ద పీఎస్ఆర్ గార్డెన్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో,ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన జిల్లా స్థాయి మెగా రైతు మేళా కార్యక్రమానికి మంత్రి సీతక్క,ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవరెడ్డి,జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పంటల మార్పిడి విధానం, నూతన వంగడాల వినియోగం, ఎరువుల వినియోగాన్ని తగ్గించే పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగం,తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే శాస్త్రీయ సాగు విధానాలు, వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు సంప్రదాయ సాగుతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, పంటల మార్పిడి ద్వారా భూసారాన్ని కాపాడుకుంటూ అధిక దిగుబడులు సాధించాలని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తున్న సాంకేతిక సూచనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ సాగులో అధిక రసాయనాలు ఉపయోగిస్తే అనేక అనర్థాలకు దారి తీస్తుంది సేంద్రియ వ్యవసాయాలతో ఆరోగ్యకర జీవనం సాధ్యపడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, రైతు రుణమాఫీ ద్వారా రూ. 21 వేల కోట్లను విడుదల చేసి దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. రైతు భరోసాతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని, రైతుల పంటను కొనుగోలు చేయడంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వ్యవసాయ భూములు ఉన్నప్పటికీ పట్టాలు లేని రైతులకు కూడా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. విత్తనాలు, ఎరువులు, పంట కొనుగోలు వంటి అంశాల్లో ఎలాంటి వివక్ష లేకుండా రైతులకు సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంలో మెగా రైతు మేళాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలు, నూతన సాగు పద్ధతులను రైతులకు చేరువ చేయడం ద్వారా వ్యవసాయాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు,జిల్లా అధికారులు,ములుగు,ఏటూరు నాగారం ఆత్మ కమిటీ చైర్మన్లు రవీందర్ రెడ్డి,కర్ల అరుణ, చల్వాయి,గోవిందరావు పేట గ్రామాల సర్పంచ్ లు,సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- రోడ్డున పడ్డ వ్యాపారులకు షాపింగ్ కాంప్లెక్స్‌లలో శాశ్వత గదులు కేటాయించాలి**

**- తాగునీరు, ఉద్యోగాలు, మెడికల్ బోర్డు నిర్వహణపై కోరుకంటి చందర్ డిమాండ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, జూన్ 11 : సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న తాగునీటి, ఉద్యోగ, వైద్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కోరుకంటి చందర్ సింగరేణి ఆర్జీ-1 ఎస్వో టూ జీఎంకు గురువారం వినతిపత్రం సమర్పించారు. సింగరేణి యాజమాన్యం కార్మిక సంక్షేమాన్ని విస్మరిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరిఖనిలోని హనుమాన్‌నగర్, శివాజీనగర్ ప్రాంతాల్లో జీవనోపాధి కోసం వ్యాపారాలు నిర్వహిస్తున్న పలువురు చిరు వ్యాపారులను అభివృద్ధి పనుల పేరుతో తొలగించి రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చివేసిన ప్రాంతంలో సింగరేణి నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌లలో నిరాశ్రయులైన వ్యాపారులకు శాశ్వతంగా గదులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆయా ప్రాంతాల్లో తిరిగి నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. సింగరేణి కార్మిక కాలనీలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు రెండున్నర సంవత్సరాలుగా నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. పనుల ఆలస్యం కారణంగా వేలాది కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీరు అందడం లేదని పేర్కొన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో 10 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని గతంలో యాజమాన్యం హామీ ఇచ్చినప్పటికీ కేవలం ఐదు ప్లాంట్లతోనే సరిపెట్టిందని, వాటిలో కొన్ని ప్రస్తుతం పనిచేయడం లేదని తెలిపారు. పనిచేయని ఆర్వో ప్లాంట్లను వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు మిగిలిన ఆర్వో ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి నది కాలుష్య నియంత్రణకు కీలకమైన సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ) నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నది పరిరక్షణ కోసం ఎస్‌టీపీ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. ఉ



ద్యోగాల అంశంపై మాట్లాడుతూ మారుపేర్లతో ఉద్యోగాలు రాకపోవడం వల్ల అనేక కార్మిక కుటుంబాలు ఆందోళనలో ఉన్నాయని తెలిపారు. విజిలెన్స్ విచారణల పేరిట కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయకుండా అర్హులైన వారందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న మెడికల్ బోర్డు సమావేశాలను వెంటనే నిర్వహించి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కార్మికులకు ఉపశమనం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల కారణంగా కోల్‌బెల్ట్ ప్రాంతంలో అసంతృప్తి పెరుగుతోందని కోరుకంటి చందర్ ఆరోపించారు. ఉద్యోగాల కల్పన, సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్య వైఖరి కారణంగా కార్మికుల్లో ఆగ్రహం పెరుగుతోందన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం పరిస్థితి తీవ్రతను గుర్తించి ఉద్యోగాల కల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు వడ్డేపల్లి శంకర్, బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు, మేకల సమ్మయ్య, తోకల రమేష్, సారయ్య నాయక్, మహేష్, మెతుకు దేవరాజ్, బొడ్డుపెల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, చింటూ, శ్రావణ్, దొమ్మేటి వాసు, కిరణ్ జి, బాను ప్రసాద్, కవితాసరోజిని తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల విద్యలో మరో విప్లవాత్మక అడుగు

**- అణగారిన వర్గాల విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యే లక్ష్యం - డిగ్రీ కళాశాలలకు యూజీసీ స్కేలు - కొత్త కోర్సులు, 9 కొత్త సీఓఈలు, ల్యాప్‌టాప్‌లు, ఆర్థిక సాయం - టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ మూడో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో కీలక నిర్ణయాలు - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్11 : సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, ప్రపంచ స్థాయి విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను సామాజిక మార్పుకు ప్రధాన ఆయుధంగా భావిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్) మూడవ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశం గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ విద్య, ఉపాధ్యాయ సంక్షేమం, ఉన్నత విద్య అవకాశాల విస్తరణకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను బోర్డు ఆమోదించింది. డిగ్రీ కళాశాలల నిర్వహణ కోసం ప్రత్యేక పరిపాలనా విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు యూజీసీ వేతన స్కేలు అమలుపై సానుకూల నిర్ణయం. తీసుకున్నారు. డిగ్రీ కళాశాలలకు న్యాక్ గుర్తింపు సాధించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు. ఉన్నత విద్య కోసం దేశ, విదేశీ విశ్వవిద్యాలయాలకు వెళ్లే ఎస్సీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఆర్థిక సహాయం అందించేందుకు ఆమోదం లభించింది. 9వ తరగతి నుంచే నీట్, జేఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు మరో 9 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించాలని నిర్ణయం. క్రాఫ్ట్ టీచర్లు, ఆర్ట్ టీచర్లను టీజీటీలుగా గుర్తించే ప్రతిపాదనకు ఆమోదం. సెలవు రోజుల్లో విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడేందుకు 'ఫోన్ మిత్ర' సౌకర్యం ఏర్పాటు చేయాలని నిర్ణయం. రాష్ట్ర కార్యాలయంలో భర్తీ చేసే పోస్టులకు రోస్టర్ విధానం అమలు చేయాలని తీర్మానం. భవిష్యత్ ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని డిగ్రీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయం. హైదరాబాద్‌లో టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ ఆధ్వర్యంలో ఫార్మసీ కళాశాల స్థాపనకు సూత్రప్రాయ ఆమోదం. గురుకుల విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఫౌండేషన్ సెంటర్లను బలోపేతం చేయడం, అదనపు స్జబెక్ట్ నిపుణులను నియమించడం. క్రీడలు, వృత్తి విద్య అభివృద్ధి కోసం స్పోర్ట్స్ కోచ్‌లు, వొకేషనల్ లెక్చరర్ల సేవలను కొనసాగించడం. డిగ్రీ విద్యార్థుల్లో విద్యా ఏకాగ్రత పెంపు కోసం మొబైల్ ఫోన్ వినియోగంపై అమలులో ఉన్న నిబంధనలను కొనసాగించడం. విద్యార్థుల పోషకాహార ప్రమాణాలు మెరుగుపరిచేందుకు అన్ని గురుకులాల్లో ఉమ్మడి మెనూ విధానాన్ని అమలు చేయడం. పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల పారితోషికాలను పెంచేందుకు ఆమోదం. 133 విద్యాసంస్థలకు సొంత భవనాలు రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న 133 గురుకుల విద్యాసంస్థలకు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా చర్చించాలని బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ తీర్మానించింది. విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్య ద్వారానే సామాజిక సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల పిల్లలు ప్రపంచ స్థాయి విద్యను అందుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గురుకుల విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, ఉన్నత విద్య అవకాశాల విస్తరణ, సాంకేతిక విద్య ప్రోత్సాహానికి మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేష్ ధోత్రే, బోర్డు ఆఫ్ గవర్నర్ కౌన్సెల్ సభ్యులు ప్రొఫెసర్ కాశీం,టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి (ఎఫ్ఏసీ) కంభంపాటి శారద, ÷ఉ÷చిఖీఇఎ÷ూ కార్యదర్శి సీతాలక్ష్మి, టీజీఆర్ఈఐఎస్ కార్యదర్శి డాక్టర్ జి. ఉషారాణి, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యదర్శి అభిలాష అభినవ్, ప్రొఫెసర్ డీఎస్ఆర్ రాజేందర్ సింగ్, ఓఎస్డీ వై.జె. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం, భద్రాద్రి జిల్లాల సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతస్థాయి సమీక్ష

**- పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు**

**- హైదరాబాద్ జలసౌధలో ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి ఉత్తమ్ సమీక్ష**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, జూన్ 11: ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, పెండింగ్ పనుల పూర్తి, సాగునీటి విస్తరణ లక్ష్యాలపై హైదరాబాద్‌లోని జలసౌధలో గురువారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించి ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీతారామ ఎత్తిపోతల సాగునీటి పథకం, సీతమ్మసాగర్ ప్రాజెక్టు, మున్నేరు-పాలేరు అనుసంధాన కాలువ పనులతో పాటు భూసేకరణ, పునరా వాసం, అటవీ అను మతుల అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రాజెక్టుల వారీగా పనుల ప్రస్తుత స్థితి, నిర్దేశిత లక్ష్యాలు, ఎదురవుతున్న సమస్యలను అధికారుల నుంచి తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగంగా పూర్తి చేసేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందిం చాలని సూచించారు. రైతులకు స్థిరమైన సాగునీటి వనరులు అందించడం, సాగు విస్తీర్ణాన్ని పెంచడం, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడం ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యమని సమావేశంలో స్పష్టం చేశారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల పరిధిలోని కీలక నీటిపారుదల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల పూర్తి ద్వారా జిల్లాలో వ్యవసాయ రంగానికి మరింత ఊతం లభిస్తుందని, రైతుల అవసరాలకు అనుగు ణంగా అన్ని పనులు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## మేయర్ మహంకాళి స్వామి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



గోదావరిఖని టౌన్, జూన్ 11: ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా వార్డు సందర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రామగుండం మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. గురువారం నగర పాలక సంస్థ 32వ డివిజన్ భీమునిపట్నం ప్రాంతంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె. అరుణశ్రీ, స్థానిక కార్పొరేటర్ తోట మమతా-కుమార్‌తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఉపరితల కాలువల్లో పేరుకుపోయిన పూడికను యంత్రాలు, కార్మికుల సహాయంతో తొలగించి నీటి ప్రవాహాన్ని సాఫీగా మార్చారు. అలాగే రహదారులకు అడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మలు, పిచ్చి మొక్కలు, పొదలను తొలగించారు. మేయర్ మాట్లాడుతూ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మూడు నెలల క్రితం ప్రారంభించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని తెలిపారు. డివిజన్‌ను పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు కూడా సహకరించాలని, రోడ్లు, కాలువల్లో చెత్త వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. కమీషనర్ అరుణశ్రీ మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో కాలువల పూడికతీత పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, ఏఈలు తేజస్విని, మనోజ్, టీపీఎస్ నవీన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# అందుబాటులో ఉండాలి.. వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- సిరిసిల్ల సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల, జూన్ 11 : వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల సుందరయ్య నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)లో జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఏ ఎన్ సీ నమోదు, ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు. వ్యాక్సిన్ గది, మందులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. సబ్ సెంటర్ లలో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.



# రామగుండంలో నిరుద్యోగులకు శిక్షణ

**- 3 నెలలపాటు కార్పోరేట్ స్థాయి ఉచిత శిక్షణ**

**- రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని, జూన్ 11 : రామగుండం నియోజక వర్గ నిరుద్యోగులకు ఒకే చోట ఉచిత శిక్షణ ఇచ్చేందుకు హైదరాబాద్ లోని పీజేఆర్ సంస్థ ముందుకు వచ్చిందని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. నగర పాలక కార్యాలయంలోని ఆయన చాంబర్ లోని గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు, ముఖ్యంగా పోలీస్ ఉద్యోగాలు సాధించే లక్ష్యంగా ఎదురుచూస్తున్న నియోజక వర్గంలోని యువతీ యువకులకు ఒకే చోట 3 నెలల పాటు కార్పొరేట్ స్థాయి ఉచిత శిక్షణ ఇస్తారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సూచనల మేరకు పీజేఆర్ సంస్థ నిర్వాహకుడు పి. జగదీశ్వర్ రెడ్డి ముందుకు వచ్చారనీ, మున్సిపల్, సింగరేణి సహకారంతో స్థానిక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, సింగరేణి పాఠశాలలో ప్రత్యేక గదులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం మున్సిపల్ ఆఫీసులో శుక్రవారం నుంచి 25వ తేదీ వరకు ప్రత్యేక కౌంటర్ తెరచి ఉంటుందనీ, ఆసక్తి గల నిరుద్యోగులు దరఖాస్తులు పూర్తి చేయాలని తెలిపారు. 3 నెలల పాటు జరిగే శిక్షణలో అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తారన్నారు. కోడింగ్ విధానంలో పరీక్ష కూడా ఉంటుందన్నారు. నిష్ణాతులైన 10 మంది శిక్షకులచే కోచింగ్ ఉంటుందన్నారు. గ్రూప్, ఫారెస్టు, పోలీస్, టెట్, తదితర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే లక్ష్యంతో నిరుద్యోగులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండే ఇక్కడే కార్పొరేట్ స్థాయిలో శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి ఉంటుందన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిర్వాహకులు జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు 47 నియోజక వర్గాల్లో నిరుపేద నిరుద్యోగులకు కార్పొరేట్ తరహాలో ఉచితంగా శిక్షణ ఇచ్చామనీ, 13 వేల మంది ఉద్యోగాలు సాధించారన్నారు. ముఖ్యంగా 20వేల మంది పోలీసులను తయారు చేయాలన్నదే తమ సంస్థ లక్ష్యమన్నారు. స్థానిక ఎమ్మెల్యే సూచనల మేరకు రామగుండం నియోజక వర్గ నిరుద్యోగులకు కూడా 3 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# త్వరలో సీఎం చేతుల మీదుగా నూతన కలెక్టరేట్ ప్రారంభం

## మంత్రి పొన్నం ప్రభాకర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, జూన్ 11 :కరీంనగర్ జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా మున్సిపల్ శాఖ అభివృద్ధి పనులతో పాటు శాతవాహన యూనివర్సిటీలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. గురువారం నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి, అనంతరం మీడియాతో మాట్లాడారు. జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా ఈ కలెక్టరేట్ నిలుస్తుందని చెప్పారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో నిలిచిపోయిన నిర్మాణ పనులు పూర్తి కావడంతో ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వసతులతో కలెక్టరేట్ సిద్ధమైందన్నారు. ప్రారంభోత్సవంలోతెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ, జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం పలు ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకు వచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.



కరీంనగర్‌ను పరిశ్రమలు, విద్య, వైద్యం, పర్యాటక రంగాల్లో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయంలో లా, ఫార్మసీ కళాశాలల ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యావకాశాలు విస్తరించాయని చెప్పారు. ఆరోగ్య రంగంలో జిల్లా హెల్త్ హబ్‌గా ఎదుగుతోందని, మెడికల్ కాలేజీని టీచింగ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసినట్లు వెల్లడించారు. మానేరు రివర్‌ఫ్రంట్ రెండో దశ పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మా శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఖిల్లాకు దేశస్థాయిలో గుర్తింపు తేవాలి

## - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మెదక్, జూన్ 11 : మెదక్ ఖిల్లాకు దేశస్థాయిలో గుర్తింపు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం మెదక్ కిల్లాను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్ సహకారంతో మెదక్ ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి రాష్ట్ర,దేశ స్థాయిలో ముందుచ్చుతామని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ పేర్కొన్నారు.ప్రజాపాలనప్రగతిప్రణాళికకార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ ఇతర అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ తో మెదక్ ఖిల్లా ను సందర్శించారు.మెదక్ ఖిల్లపైన ఉన్న గజశాల,దర్వాజాలు, జైలును తదితర చారిత్రక అంశాలను కలెక్టర్ ప్రతిమ సింగ్ అడిగి తెలుసుకున్నారు. మెదక్ ఖిల్ల పైన ఎక్కడ డ్యామేజ్ అయింది, ఎక్కడ శిథిలావస్థకు చేరింది అనే అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అందులో భాగంగా గురువారం ఖిల్లా పైన అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల మొక్కలను,ముళ్ల పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. మెదక్ జిల్లాలో దొరికిన పురావస్తు విగ్రహాలు,తదితర శాసనాలు,వివిధ అంశాలతో మెదక్ ఖిల్లపై మ్యూజియంను ఏర్పాటు చేసి మెదక్ జిల్లా చరిత్రను చెప్పే విధంగా పర్యాటకులకు అందుబాటులో ఉంచుతామన్నారు.జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద నిధులు తీసుకొచ్చి మెదక్ జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు.మెదక్ ఖిల్లాపై లెదర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు.రాబోవు రోజుల్లో ఖిల్లాపై సాంస్కృతిక కార్యక్రమాలు చేయడానికి అనువైన ప్రదేశం అని కొనియాడారు.మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరగా ఉన్నటువంటి నేపథ్యంలో జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు.







# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - వ్యవసాయంలో రసాయనాల వినియోగాన్ని తగ్గించాలి

## - డీఆర్‌డిఓ నాగిరెడ్డి, ఆక్షన్ ఎయిడ్ ప్రోగ్రామ్ లీడ్ డాక్టర్ ఇర్ఫాన్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, జూన్ 11 : పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆక్షన్‌ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని వెటర్నరీ శాఖ సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగంలో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని క్రమంగా తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకు పెరుగుతుండటం ఆందోళనకరమని, వాడిన ప్లాస్టిక్ సంచులు, కవర్లను నిర్లక్ష్యంగా పారవేయడం వల్ల పశువులు వాటిని తిని ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి పీవీ రమణారెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె. రమేష్ మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని కోరారు. ఆక్షన్‌ఎయిడ్ ప్రోగ్రామ్ లీడ్ డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావం వ్యవసాయ రంగంపై తీవ్రంగా పడుతోందని, దీంతో ఆహార భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశముందని అన్నారు. భూమి ఉష్ణోగ్రతలు పెరగడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం, అడవుల విస్తీర్ణం క్షీణించడం వంటి పరిణామాలు భవిష్యత్‌కు ప్రమాద సంకేతాలని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపై గ్రామస్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం సమన్వయం చేయగా, వివిధ సంస్థల నాయకులు బట్టు రామచంద్రయ్య, కె. శ్రీశైలం, వినోద్, ఎల్‌ఆర్పీ ప్రతినిధులు జె. కవిత, టి. చంద్రకళ, అనూష, శిరీష తదితరులు పాల్గొన్నారు. సుమారు 50 మంది హాజరయ్యారు.



# రోడ్డు పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హుస్నాబాద్, జూన్ 11 : హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే కొత్తపల్లి రాజీవ్ రహదారి వరకు నిర్మితమవుతున్న ఫోర్ లేన్ రోడ్డు విస్తరణ పనులను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పరిశీలించారు. రోడ్డు విస్తరణలో భాగంగా రహదారి పక్కన ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపు, వాటి స్థానంలో నిర్మిస్తున్న విద్యుత్ టవర్ల పనులను ఆయన పరిశీలించి, సంబంధిత సిబ్బందితో మాట్లాడారు. విద్యుత్ స్తంభాల తొలగింపు ప్రక్రియను వేగవంతం చేసి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొండాపూర్ గ్రామ శివారులో రహదారి విస్తరణలో భాగంగా నిర్మిస్తున్న కల్వర్టులను పరిశీలించిన మంత్రి, పెండింగ్‌లో ఉన్న కల్వర్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కాగా హుస్నాబాద్-కొత్తపల్లి నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రభుత్వం ప్యాకేజీ-1, 2 కింద మొత్తం రూ.163.20 కోట్లు మంజూరు చేసిందని, ఇందులో కొత్తపల్లి నుంచి సందరగిరి వరకు 10 కిలోమీటర్ల రహదారి విస్తరణకు ప్యాకేజీ-1 కింద రూ.86 కోట్లు, సందరగిరి నుంచి హుస్నాబాద్ వరకు ప్యాకేజీ-2 కింద రూ.77.20 కోట్లు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. రహదారి నిర్మాణం పూర్తయితే హుస్నాబాద్-కరీంనగర్ మధ్య రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయి.



# అభివృద్ధి పనుల్లో నాణ్యతే ప్రమాణం

## - 100 పడకల ఆసుపత్రి నిర్మాణం వేగవంతం చేయండి

## - కల్వకుర్తిలో అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మిక తనిఖీ

## - సమస్యలను కలెక్టర్ కు వివరించిన మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కల్వకుర్తి, జూన్ 11 : ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన సంక్షేమ సేవలు అందించడంలో ఎలాంటి రాజీ పడొద్దని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించి పురోగతిని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, క్యాటిల్ మార్కెట్‌ను సందర్శించిన కలెక్టర్ ఆయా పనుల నాణ్యత, పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి ప్రాజెక్టు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తికావాలని, నిర్వహణలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మొదటగా ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన కలెక్టర్, షాపుల కేటాయింపు విధానం, వినియోగ పరిస్థితులు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ వాణిజ్య సముదాయం ద్వారా స్థానిక యువతకు, చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు పెరగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఖాళీగా ఉన్న దుకాణాలను అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన కేటాయించి వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆసుపత్రి పూర్తయిన అనంతరం కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీర్లకు సూచించారు. అవసరమైతే అదనపు సిబ్బంది, నిర్మాణ సామగ్రిని వినియోగించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. తదుపరి క్యాటిల్ మార్కెట్‌ను సందర్శించిన కలెక్టర్, అక్కడి సదుపాయాలను పరిశీలించారు. పశువుల కొనుగోలు, విక్రయాల కోసం వచ్చే రైతులు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకురావాలంటే నాణ్యత, పారదర్శకత, సమయపాలన కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి పనిని బాధ్యతాయుతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రాహుల్,కమిషనర్ మహమ్మద్ షేక్, కౌన్సిలర్లు కొల్లోజు రాజేష్ కుమార్,రమాకాంత్ రెడ్డి,చంద్రకాంత్ రెడ్డి, ఏజాస్, మబ్బు రామరాజు, శ్రీనివాస్,గణేష్, నాయక్ హనుమా నాయక్, కర్ణాకర్ రెడ్డి, మాక్బుల్ యువ నాయకులు గోరటి శ్రీనివాస్, దున్న సురేష్ ,మున్సిపల్, ఆయా శాఖల అధికారులు,పాల్గొన్నారు.




# క్రికెట్ శిక్షణ శిబిరం ముగింపు

## చిన్నారులకు సర్టిఫికెట్ల ప్రదానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, జూన్ 11 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ హాజరై శిక్షణ పూర్తి చేసిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆర్జీ-1 సేవా సమితి అధ్యక్షురాలు అనితా లలిత్ కుమార్, కేడీసీఏ ఉపాధ్యక్షుడు ఎన్.మురళీధర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లలిత్ కుమార్ మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రికెట్ ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, సమయపాలన, గెలుపోటములను సమానంగా స్వీకరించే గుణాలు అలవడతాయని పేర్కొన్నారు. శిబిరంలో నేర్చుకున్న నైపుణ్యాలను ప్రతిరోజూ సాధన చేస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని సూచించారు. క్రికెట్‌లో విజయానికి ఫిట్‌నెస్, అంకితభావం, పట్టుదల అవసరమని తెలిపారు. అనంతరం క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హెచ్సీఏ, కేడీసీఏ సభ్యులు, కోచ్‌లు, తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు డి.కిరణ్ కుమార్, శిక్షకులు సురేష్, శేఖర్, రవికుమార్, శ్రీనాథ్, క్రీడాకారులు, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణిని దోచుకున్న బీఆర్ఎస్ మళ్లీ వస్తోంది... జాగ్రత్త!

## - లూటీని కొనసాగిస్తున్న కాంగ్రెస్‌కు కార్మికులే బుద్ధి చెప్పాలి - లూటి చేసినోళ్లే లాఠి పట్టినట్లు ఉన్న పాలకుల తీరు


## - సింగరేణి ఆర్థిక దివాళాపై కేంద్రం జోక్యం చేసుకోవాలి - ఎస్సీఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి, జూన్ 11 : సింగరేణిని దోచుకుని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన బీఆర్ఎస్ పార్టీ మళ్లీ కార్మికుల ముందుకు వస్తోందని, అదే దోపిడీ విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని ఎస్సీఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సింగరేణిని లూటీ చేసిన వారే ఇప్పుడు కార్మికుల రక్షకులమంటూ లాఠీలు పట్టి ఉద్యమాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. స్థానిక బిఎంఎస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణికి రావాల్సిన బకాయిలు పదిరెట్లకు పైగా పెరగడం రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, అవినీతి, కార్మిక వ్యతిరేక విధానాలకు నిదర్శనమని అన్నారు. ప్రతి ఏడాది వేల కోట్ల రూపాయలు రాయల్టీ, పన్నుల రూపంలో రాష్ట్ర ఖజానాకు అందిస్తున్న సింగరేణి అభివృద్ధి, విస్తరణ, కొత్త గనుల సాధన విషయంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. 2012లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సింగరేణికి రావాల్సిన బకాయిలు రూ.3,670 కోట్లు మాత్రమే ఉండగా, బీఆర్ఎస్ పాలనలో అవి రూ.30,286 కోట్లకు పెరిగాయని తెలిపారు. ప్రస్తుతం బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల పాలన కలిపి సింగరేణికి రావాల్సిన మొత్తం బకాయిలు సుమారు రూ.53 వేల కోట్లకు చేరాయని పేర్కొన్నారు. ఈ బకాయిలను సకాలంలో చెల్లించి ఉంటే కనీసం 45 కొత్త బొగ్గు గనులను ప్రారంభించే అవకాశం ఉండేదని, బ్యాంకుల్లో పెట్టుబడిగా ఉంచినా ఏటా సుమారు రూ.3,600 కోట్ల వడ్డీ ఆదాయం వచ్చేదని అన్నారు. ప్రభుత్వాల వైఫల్యం కారణంగా సింగరేణి ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల నష్టాన్ని భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి తెలంగాణ ప్రభుత్వానికి ఏటా సుమారు రూ.7 వేల కోట్ల ఆదాయం సమకూరుస్తున్నప్పటికీ సంస్థ భవిష్యత్తుపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కనిపించడం లేదన్నారు. కొత్త బొగ్గు బ్లాకుల సాధనలో రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం, అప్పటి గుర్తింపు సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. పార్లమెంట్‌లో బొగ్గు గనుల సవరణ




చట్టానికి మద్దతు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు, నేడు అదే చట్టాన్ని వ్యతిరేకిస్తూ కార్మికులను మభ్యపెట్టడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని విమర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీఎంకేఎస్--బీఎంఎస్ పలు డిమాండ్లను ప్రభుత్వాల ముందుంచింది. సింగరేణికి రావాల్సిన రూ.53 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కొత్త బొగ్గు బ్లాకులు, గనుల సాధనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కొత్త ఉద్యోగాలను భర్తీ చేయాలని, రాజకీయ జోక్యం మరియు అవినీతికి సింగరేణిని దూరంగా ఉంచాలని, కార్మికుల హక్కులు మరియు సంస్థ భవిష్యత్తును పరిరక్షించాలని డిమాండ్ చేసింది. సింగరేణి మనుగడ, కొత్త బొగ్గు బ్లాకుల సాధన, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని అప్పాని శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వెలబోయిన సుజేందర్, కేంద్ర కమిటీ సభ్యుడు పంద్రాల మల్లయ్య, రాసకట్ల నర్సింగరావు, కాడారి శంకర్, డి.నారాయణ, పని రమేష్, ఒరం లక్ష్మణ్, కొత్తూరి మల్లేష్, కటకం శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్, పునీత్ రావు, చిట్యాల ప్రవీణ్, రాజు నాయక్, దేవర సమ్మయ్యతో పాటు పలువురు కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

## జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, జూన్ 11 : బాల కార్మిక వ్యవస్థ సమాజానికి శాపమని, ప్రతి చిన్నారికి విద్య, రక్షణ, స్వేచ్ఛాయుత బాల్యం అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అవగాహన వాల్ పోస్టర్‌ను గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ పిల్లల బాల్యాన్ని, వారి భవిష్యత్తును దోచుకునే సామాజిక దురాచారమని అన్నారు. ప్రతి చిన్నారికి విద్యను అభ్యసిస్తూ ఆనందంగా ఎదిగే హక్కు ఉందని పేర్కొన్నారు. బాల కార్మికులను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి వారిని తిరిగి విద్యా ప్రవాహంలోకి తీసుకురావడానికి ప్రతి పౌరుడు సహకరించాలని పిలుపునిచ్చారు.

ప్రజాలక్ష్యం

**సంపాదకీయం**

# మమత అరాచకాలకు కాంగ్రెస్ అండ !

మామూలు వావాయి చెప్పులు...ముతక చీర..చంకలో సంచీ వేసుకుని సామాన్య స్త్రీలా కనిపించే ఆహార్యంతో ..పదిహేనేళ్లపాటు బెంగాల్‌ను ఏలిని మమతా బెనర్జీ, ఆ రాష్ట్రాన్ని ఎంతమేరకు భ్రష్టు పట్టించాలో అంతగా భ్రష్టు పట్టించారు. ఏం సాధించారంటే ఏమీ లేదు. అధికారం కోసం ఎంతకైనా తెగించడం అలవాటు చేసుకున్నారు. సంసారం పిల్లలు లేరు. అయినా మేనల్లుడిని పెట్టుకుని బెంగాల్‌లో రాజ్యమేలారు. నందిగ్రామ్‌తో రాష్ట్రంలోకి పరిశ్రమలు రాకుండా అడ్డుకుని, ప్రజల్లో మంచి ఇమేజ్ సాధించి..అదే ప్రజలను రాచిరంపాన పెట్టిన రాక్షసిగా పేరుగడించారు. పదిహేనేళ్లుగా అధికార మదంతో తనకు తిరుగులేదనిపించారు. అన్నింటికి మించి భారత భద్రతకు విఘాతం కలిగించారు. పొరుగునే ఉన్న బంగ్లాదేశీయులు యధేచ్ఛగా బెంగాల్లోకి గోడదూకారు. ఇక్కడే తిష్టవేశారు. వారిని ఓటు బ్యాంకుగా మలచుకున్న మమత బెనర్జీ దేశానికి సవాల్ విసిరిన అక్రమ వలసదారుల ఆగడాలను గుర్తించలేదు. తనకు తిరుగులేదని భావించి అనరాచక పాలనకు తెరతీసారు. రేప్‌లు, మర్డర్లు, దోపిడీలు, దొమ్మీలు జరుగుతున్నా.. పట్టించుకోలేదు. సామాన్యులు భయంభయంగా బతికారు. బిజెపి దెబ్బతో ఇప్పుడు దిమ్మతిరిగి నేలమీద పడ్డారు. తన ఉనికికే సవాల్‌గా మారింది. దీంతో కాంగ్రెస్‌తో కాళ్లబేరానికి వచ్చారు. అందుకే మమతాబెనర్జీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. టీఎంసీ సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన 3 రోజులకే మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం ఆమె అస్సాం సీఎం హిమంత శర్మతో సమావేశమయ్యారు. త్వరలో ఆమె బీజేపీలో చేరతారని సమాచారం. అస్సాంకు చెందిన సుష్మితా దేవ్ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సంతోష్ మోహన్ దేవ్ కుమార్తె. గతంలో ఆమె అస్సాంలోని సిల్చార్ నుంచి గెలుపొందారు. ఇకపై అస్సాంలోనే రాజకీయాలు చేస్తానని, బెంగాల్‌లో కాదని ఆమె స్పష్టం చేశారు. తాజాగా ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో అక్కడ దాదాపు టిఎంసి ఖాళీ అవుతోంది. నిజానికి ప్రాంతీయ పార్టీలు ఇంతగా దెబ్బతిన్న దాఖాలు ఏ రాష్ట్రం లోనూ లేవు. మమత మీద విశ్వాసం లేదంటే ఆమె ఎంతగా నియంతలా వ్యవహరించారో తెలిసిపోతోంది. ఇప్పటికే అసెంబ్లీలో ఎమ్మెల్యేలు వేరుకుంపటి పెట్టుకున్నారు. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు. దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. జగదీశ్ చంద్ర మసునియా, ఖలి ఉర్ రహమాన్, అబు తాహిర్ ఖాన్, పార్థ భౌమిక్, బాపి హల్దార్, మాలా రాయ్, మితాలీ బాగ్, దీపక్ అధికారి, కాళీపాద సొరేన్, జూన్ మాలియా, అరూప్ చక్రవర్తి, షర్మిలా సర్కార్, అసిత్ కుమార్, శతాబ్ది రాయ్, రచనా బెనర్జీ కూడా తిరుగుబాటుదారుల బృందంలో ఉన్నారు. టీఎంసీకి లోక్‌సభలో 28 మంది సభ్యులుండగా 19 మంది రెబల్స్‌గా ప్రకటించుకున్నారు. మరోవైపు పశ్చిమబెంగాల్ శాసనసభకు ఇటీవల ఎన్నికైన 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేల్లో 64 మంది తిరుగుబాటు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఎమ్మెల్యేలు, ఎంపీల్లో చీలికలు, నేతల రాజీనామాల నేపథ్యంలో ఆ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ నేత సోనియాగాంధీ ప్రతిపాదించి నట్టు సమాచారం. మమతను దారికి తెచ్చుకోవడానికి, బెంగాల్లో కాలు మోపడానికి కాంగ్రెస్‌కు ఇదొక్కటే అవకాశం. అయితే ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయి, బీజేపీ పాలన ప్రారంభమైన దరిమిలా.. టీఎంసీలో అంతర్గత కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి. మరోవైపు బీజేపీ నుంచి ఒత్తిళ్లు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఒత్తిళ్ల నుంచి బయట పడేందుకు టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడమే పరిష్కారమని సోనియా సూచించినట్టు తెలిసింది. మరోవైపు, అభిషేక్ బెనర్జీ కాంగ్రెస్ నేత రాహుల్‌తో భేటీ అయ్యారు. టీఎంసీ అగ్రనేతలుగా ఉన్న వారు పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేయడంతో పాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతిస్తామని ప్రకటించారు. దీంతో పార్టీ భవితవ్యంపై మమత తల్లడిల్లుతున్నారు. భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు సాగాలన్నది మరింత ఇబ్బందికరం గా మారింది. 64 మంది ఎమ్మెల్యేలు.. రితబ్రత బెనర్జీ నేతృత్వంలో చీలిపోగా, 28 మంది ఎంపీల్లో 20 మంది కకోలీ ఘోష్ దస్తీదార్ నేతృత్వంలో విడిపోయి.. ఎన్డీయేకు మద్దతిస్తామని, తమను ప్రత్యేక సమూహంగా గుర్తించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖరాశారు. ఈ పరిణామాలతో టీఎంసీ పార్టీ మమత చేతుల్లోంచి జారిపోయే ప్రమాదం ఏర్పడింది. చీలిక వర్గాలకు 'గుర్తింపు' లభిస్తే.. పార్టీ గుర్తు, జెండా సహా టీఎంసీ ఆస్తులపైనా హక్కులు లభించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ఢిల్లీలో సోనియాగాంధీని కలుసుకుని సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం బుధవారం కూడా మరోసారి ఇరువురు భేటీ అయ్యారు. ఈ సందర్భంగానే సోనియాగాంధీ.. విలీన ప్రతిపాదనను మమత ముందు ఉంచారని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్‌లో విలీనం చేయడం ద్వారా బలమైన ప్రతిపక్షంగా బీజేపీని ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని ఆమె సూచించారని పేర్కొన్నాయి. టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే, మమతా బెనర్జీకి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షురాలి పదవితోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి ప్రధాన కార్యదర్శి పదవులు ఇస్తామని సోనియాగాంధీ హామీ ఇచ్చినట్టు తెలిపాయి. ఈ ప్రతిపాదనపై తక్షణమే నిర్ణయం తీసుకోలేనని, కొన్ని రోజుల సమయం కావాలని మమత కోరినట్టు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి. టీఎంసీ విలీన ప్రతిపాదన వార్తలపై బెంగాల్ కాంగ్రెస్ విభాగం సీనియర్ నాయకులు తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. అక్రమార్కులు, అన్యాయాలు చేసిన పార్టీని కాంగ్రెస్‌లో ఎలా కలుపుకొంటారని నిలదీస్తున్నారు. అధికారికంగా దీనిపై ప్రకటన వచ్చాక తమ నిర్ణయం వెల్లడిస్తామని కొందరు నేతలు తెలిపారు. దీంతో కాంగ్రెస్‌కు కూడా చిక్కులు తప్పేలా లేవు. గతంలో కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయాల్లోకి ప్రవేశించిన మమత.. 28 ఏళ్ల కిందట 1998లో కాంగ్రెసతో విభేదించి తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. వరుసగా మూడు సార్లు బెంగాల్ ఎన్నికల్లో విజయం దక్కించుకుని అధికారంలోకి వచ్చారు. అయితే ఆమె పార్టీని కూడా సరిగా నడపలేరని తాజా పరిణామాలు రుజువు చేస్తున్నాయి. ఎన్నో

# జనాభాలో సింహభాగం కాదు...

# అధికారంలో సింహాసనం కావాలి...!

## బహుజన భారతం-1




**"ఎంతకాలం ఈ నిశ్శబ్దం? ఎంతకాలం ఈ వివక్ష? ఏ మట్టిని నమ్ముకుని, ఏ చెమట చుక్కలతో తెలంగాణ కోటలను నిర్మించామో... అదే కోటల వెలుపల బానిసల్లా నిలబడే దుస్థితి ఇంకా ఎంతకాలం? 56 శాతం సింహభాగం మనదైతే... సింహాసనంపై కూర్చునే హక్కు మనకెందుకు లేదు?"తెలంగాణ మట్టి సాక్షిగా, పోరాటాల చరిత్ర సాక్షిగా నేడు బహుజన గుండెల్లో రగులుతున్న ప్రశ్న ఇది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచింది మన బహుజన బిడ్డలే, బలిదానాలతో ఈ గడ్డను తడిపింది మన బహుజన శక్తులే! కానీ, రాష్ట్రం సిద్ధించిన తర్వాత, అధికార ఫలాలు పంచే సమయానికి మాత్రం అదే శ్రమజీవుల చేతులకు 'సంక్షేమం' అనే నకిలీ సంకెళ్లు వేసి, శాసనాధికారాన్ని మాత్రం కొన్ని ఆధిపత్య కుటుంబాలే చేజిక్కించుకున్నాయి. ఇది కేవలం ఒక వ్యాసం కాదు... దశాబ్దాలుగా మనకు జరుగుతున్న సామాజిక అన్యాయంపై, రాజకీయ వంచనపై గురిపెట్టిన ఒక అక్షర ఆయుధం! తెలంగాణ బీసీ యువతరాన్ని మేలుకొలిపి, వారి నరనరాల్లో ఆత్మగౌరవ రక్తాన్ని ఉరకలెత్తించే ఒక చైతన్య శంఖారావం.**

కుల గణన అనే 'సామాజిక ఎక్స్-రే' తెలంగాణ సమాజంలో ఉన్న నిలువు దోపిడీని నిరూపించింది. రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న 56.36 శాతం జనాభా మనదైతే, చట్టసభల్లో మనకు దక్కిన వాటా కేవలం 16 శాతమా? కేవలం 4.8 శాతం ఉన్న ఆధిపత్య వర్గం 44 శాతం సీట్లను శాసిస్తుంటే, కేవలం అరశాతం కూడా సంఖ్యాబలంలేని కులం తొమ్మిదిన్నరేళ్లపాటు మెజారిటీ ప్రజలమీదపడి కుటుంబాధి పత్యాన్ని కొనసాగిస్తే... మనం ఇంకా ఎంతకాలం మూగప్రేక్షకుల్లా ఉండిపోవాలి?

### ఓ బీసీ యువతీయువకులారా... ఒక్కసారి ఆలోచించండి!

నీకు కావలసింది కేవలం ఎన్నికలప్పుడు ఇచ్చే గొర్రెల పంపిణీనో, కులవృత్తుల సబ్సిడీలో లేక అసెంబ్లీలో, పార్లమెంట్లో నీ జాతి భవిష్యత్తును నిర్ణయించే శాసనాధికారమా? ఆధిపత్య కులాలు మనల్ని ఎప్పటికీ 'యాచకులు' (Beneficiaries) గానే ఉంచాలని చూస్తు న్నాయి కానీ 'పాలకులు' (Rulers) కావడం వారికి ఇష్టం లేదు. బడ్జెట్ నిధులు కేటాయించినట్లు నటిస్తూ, ప్రతియేటా వాటిని ఖర్చు చేయకుండా ల్యాప్ చేయడం మనల్ని ఆర్థికంగా, సామాజికంగా అణచి ఉంచే వ్యూహాత్మక కుట్ర కాదా?

### ఆధిపత్య రాజకీయాల వ్యూహం: 'సెంటిమెంట్' ఒక ఆయుధం

బహుజనులను రాజకీయంగా ఎదగకుండా చేయడానికి పాలకవ ర్గాలు వాడిన అతిపెద్ద అస్త్రం... తెలంగాణ సెంటిమెంట్. హక్కుల గురించి మాట్లాడితే "ప్రాంతీయ ద్రోహులు"గా ముద్రవేసి, సామాజిక న్యాయ పోరాటాలను తొక్కిపెట్టారు. కుల సంఘాలను తమ సొంత పార్టీల జెండాలు మోసే కూలీలుగా మార్చేశారు. బీసీల ఐక్యతను చూసి భయపడి, ప్రతి కులానికి ఒక 'ఆత్మగౌరవ భవనం' అనే ముక్క విసిరేసి, మన అసలైన రాజకీయ ఆత్మగౌరవాన్ని కాలరాశారు.

### విచ్ఛిన్నం కాదు... విప్లవం కావాలి: ఉప-కులాల ఐక్యతే ఏకైక మార్గం

మన బలహీనతే ఆధిపత్య కులాల బలం. మనం 133కి పైగా ఉప-కులాలుగా విడిపోయి, ముదిరాజ్ అని, యాదవ అని, గౌడ అని, మున్నూరు కాపు అని మనలో మనమే కొట్టుకుంటూ ఉంటే... లబ్ధి పొందేది ఆ 4 శాతమే!

**ఐక్యత లేకపోతే అణచివేతే:** మనం విడిపోతే ఓటు బ్యాంకుగా మిగిలిపోతాం, ఏకమైతే ఒక రాజకీయ శక్తంగా అవతరిస్తాం.

**యువతరం బాధ్యత:** నేటి బీసీ యువత ఈ ఉప-కులాల సంకెళ్లను తెంచుకోవాలి. చదువుకున్న మీ మేధస్సు, మీలోని ఆవేశం కులాల మధ్య గోడలు కట్టడానికి కాదు... ఆధిపత్య కోటలను బద్దలు కొట్టడానికి ఉపయోగపడాలి.

**"ఎవరి పాదాల చెంతనైతే మన హక్కులను కోల్పోయామో... అదే పాదాల చెంత కూర్చుని న్యాయం చేయమని అడగడం ఆత్మ ద్రోహం. ఇకపై మన నినాదం సంక్షేమ భిక్ష కాదు... సార్వభౌమా ధికారం!"**

తెలంగాణ బీసీ యువతరమా! సమయం ఆసన్నమైంది. కుల గణన మన చేతికి ఇచ్చిన అస్త్రం. సంఖ్యాబలం మనకుంది, సత్తా మనకుంది. ఇకపై ఏ రాజకీయ పార్టీ అయినా మన దరికి వస్తే... పథకాల గురించిన ప్రగల్భాలు కాదు, జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో సీట్లెన్ని ఇస్తారో తేల్చమని నిలదీయండి. మన ముత్తాతలు నాగలి పట్టారు, మన తండ్రులు జెండాలు మోశారు... కానీ నేటి తరం కలం పడుతుంది, గళం విప్పుతుంది, చట్టసభల్లో అడుగుపెట్టి ఈ గడ్డను శాసిస్తుంది. కులాల విభజనను పక్కనపెట్టి 'బహుజన మహాకూటమి'గా ఏకమవ్వడమే శతాబ్దాల అణచివేతకు ఏకైక ముగింపు. బహుజన సింహం ఇప్పుడిప్పుడే కళ్లు తెరుస్తోంది!

**1. జనాభా బలం వర్సెస్ రాజకీయ అధికారం:** సంఖ్యా వైరుధ్యం తెలంగాణ చట్టసభల్లో జనాభా నిష్పత్తికి, రాజకీయ ప్రాతినిధ్యానికి మధ్య ఉన్న వ్యత్యాసం ప్రజాస్వామ్య సమతుల్యతను ప్రశ్నిస్తోంది. మీరు పేర్కొన్న గణాంకాల ఆధారంగా చూస్తే ఈ వ్యత్యాసం స్పష్టంగా అర్థమవుతుంది:

| సామాజిక వర్గం | జనాభా శాతం (సుమారుగా) | చట్టసభల్లో/రాజకీయాల్లో ప్రాతినిధ్యం |
|---|---|---|
| వెనుకబడిన తరగతులు (BC) | 56% | 16% - 18% |
| ఆధిపత్య/ముందుకున్న కులాలు (ఉదా: రెడ్డి) | 4.8% | 40% - 44% |

### ఈ అసమతుల్యతకు ప్రధాన కారణాలు:

**ఆర్థిక బలం మరియు భూస్వామ్య నేపథ్యం:** ఆధునిక ప్రజాస్వామ్యం లో ఎన్నికలు అత్యంత ఖరీదైనవిగా మారాయి. చారిత్రకంగా భూస్వామ్య, పెట్టుబడిదారీ నేపథ్యం ఉన్న ఆధిపత్య కులాల వద్ద ఉన్న ఆర్థిక వనరులతో బీసీ అభ్యర్థులు పోటీ పడలేకపోతున్నారు.

టికెట్ల కేటాయింపులో వివక్ష: ప్రధాన రాజకీయ పార్టీల అధినాయకత్వాలు ఎక్కువగా ఆధిపత్య కులాల చేతుల్లోనే ఉండటం వల్ల, వారు 'గెలుపు గుర్రాలు' అనే నెపంతో తమ సామాజిక వర్గాలకే కీలక నియోజకవర్గాల్లో టికెట్లు కేటాయిస్తూ వస్తున్నారు. బీసీలను కేవలం నిర్దిష్ట స్థానాలకే పరిమితం చేస్తున్నారు.

### 2. బడ్జెట్ కేటాయింపులు-ఆచరణలో ఉదాసీనత

గడిచిన దశాబ్ద కాలంలో బీసీల సంక్షేమానికి బడ్జెట్లో వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటనలు వస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అవి పూర్తి స్థాయిలో ఖర్చు కాకపోవడానికి పరిపాలనాపరమైన, రాజకీయ కారణాలు ఉన్నాయి.

**టోకనిజం (Tokenism):** బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించినట్లు చూపించి రాజకీయంగా ప్రయోజనం పొందడం, కానీ విడుదలకు వచ్చేసరికి ఆంక్షలు విధించడం ఒక వ్యూహంగా మారింది.

**నిధుల దారి మళ్లింపు & ల్యాప్ కావడం:** ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి బీసీ కార్పొరేషన్లకు కేటాయించిన నిధులు విడుదల కాకపోవడం లేదా ఇతర ప్రాధాన్యత పథకాలకు (ఉదాహరణకు ఉచితాలు, మౌలిక వసతులు) దారిమళ్లించడం జరుగుతోంది.

**మంత్రివర్గంలో ప్రాతినిధ్య లోపం:** జనాభా దామాషా ప్రకారం మంత్రివర్గంలో బీసీలకు కీలకమైన పోర్ట్‌ఫోలియోలు (ఆర్థిక, హోం, రెవెన్యూ వంటివి) దక్కవు. కేవలం సంక్షేమ శాఖలకే వారిని పరిమితం చేయడం వల్ల, ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో (Decision Making) బీసీ నేతలు ఒత్తిడి తీసుకురాలేకపోతున్నారు.

### 3.బీసీ ఉద్యమాలు ఎందుకు ప్రభావితం చేయలేకపోతున్నాయి?

56 శాతం జనాభాను ఏకం చేసి పాలకవర్గాలపై ఒత్తిడి తేవడంలో బీసీ సంఘాలు, కులసంఘాలు విఫలం కావడానికి గల అంతర్గత ప్రతిబంధకాలు:

**ఉప-కులాల విభజన (Sub-Caste Fragmentation):** బీసీ అనేది ఒకే సమూహం కాదు. ఇందులో 130 కి పైగా ఉప-కులాలు ఉన్నాయి. ఈ కులాల మధ్య సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు ఉన్నాయి. మున్నూరు కాపు, యాదవ, గౌడ వంటి సాపేక్షంగా బలమైన కులా లకు, అత్యంత వెనుకబడిన వర్గాలకు (వీదీజ) మధ్య సమన్వయం లోపించింది.

**నాయకత్వాల కో-ఆప్షన్ (Co-optation):** బీసీ ఉద్యమాల్లో ఎదిగిన కీలక నాయకులను ఆధిపత్య కులాల పార్టీలు తమ వైపు తిప్పుకుని, వారికి పదవులు లేదా కాంట్రాక్టులు ఇచ్చి వారి స్వతంత్ర గొంతుకను నొక్కేస్తున్నాయి. దీనివల్ల ఉద్యమాలు "నాయకత్వ లోపం"తో కొట్టుమిట్టాడుతున్నాయి.

### 4. తెలంగాణ సెంటిమెంట్, ఆధిపత్య రాజకీయాల వ్యూహం

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అత్యధికంగా బలిదానాలు చేసుకున్నది, పోరాడినది బీసీ, ఎస్సీ, ఎస్టీ బహుజన వర్గాలే. కానీ, రాష్ట్రం సిద్ధించిన తర్వాత అధికారం ఆధిపత్య కులాల చేతుల్లోకి వెళ్ళింది.

**సెంటిమెంట్ రాజకీయాల పాత్ర:**

రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో "తెలంగాణ పునర్నిర్మాణం", "ప్రాంతీయ అస్తిత్వం" అనే సెంటిమెంట్ను పాలకపక్షాలు బలంగా వాడుకున్నాయి. ఈ సెంటిమెంట్ ముందు కులాల వారీగా హక్కుల డిమాండ్లు, సామాజిక న్యాయం వంటి అంశాలు కొంతకాలం పాటు వెనక్కి నెట్టబడ్డాయి. సామాజిక హక్కుల గురించి మాట్లాడితే "తెలంగాణ ద్రోహులు"గా ముద్రవేసే వాతావరణాన్ని పాలకవర్గాలు సృష్టించాయనే విమర్శలో వాస్తవం లేకపోలేదు.

**టీఆర్ఎస్ (ప్రస్తుత బి.ఆర్.ఎస్) బీసీ ఎజెండా వెనుక ఆంతర్యం:**

వెలమ సామాజికవర్గ నాయకత్వంలోని నాటి ప్రభుత్వం బీసీ ఎజెండాను (ఉదాహరణకు: గొర్రెల పంపిణీ, చేనేత బంధు, కుల వృత్తులకు ఆర్థిక సాయం, ఆత్మగౌరవ భవనాల నిర్మాణం) ఎత్తు కోవడం వెనుక స్పష్టమైన రాజకీయ ఆంతర్యం ఉంది:

**రాజకీయ బేస్ నిలబెట్టుకోవడం:** బీసీలు ఏకమైతే తమ అధికారానికి ముప్పు వస్తుందని గ్రహించి, వారిని రాజకీయంగా కాకుండా 'లబ్ధిదారులు' (Beneficiaries) గానే ఉంచడానికి సంక్షేమ పథకాలను ఒక సాధనంగా వాడుకున్నారు.

**స్వతంత్ర రాజకీయ ఎదుగుదలకు బ్రేక్:** కులవృత్తుల చుట్టూనే బీసీల ఆలోచనలను పరిమితం చేయడం ద్వారా, వారు చట్టసభల్లో సీట్లు, రాజకీయ అధికారం వైపు అడుగులు వేయకుండా నిరోధించ గలిగారు. కల్వకుంట్ల కవిత వంటి నాయకులు ఈ సమీకరణాలను బ్యాలెన్స్ చేయడానికి, కుల సంఘాల మద్దతు కూడగట్టడానికి బీసీ ఎజెండాను వ్యూహాత్మకంగా ఉపయోగించారు.

తెలంగాణ రాజకీయాలలో నేడు బీసీల ఆత్మపరిశీలనకు చారిత్రక అనివార్యత ఏర్పడింది. కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా మిగిలిపోకుండా, "రాజకీయ అధికారంలో భాగస్వామ్యం" అనే స్పృహ బీసీ సమాజంలో పెరిగినప్పుడే ఈ అసమతుల్యత తొలగిపోతుంది. ఉప-కులాల పట్టింపులను పక్కనబెట్టి, బహుజన ఐక్యత సాధించడమే దీనికి ఏకైక పరిష్కారం.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల గణన (SEEEPC) అధికారిక గణాంకాలు వెల్లడి కావడంతో రాష్ట్ర రాజకీ యాల్లో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ఈ సర్వే ద్వారా తేలిన వాస్తవాలు, సంఖ్యలు కేవలం కాగితాలకే పరిమితం కాకుం డా, రాబోయే రోజుల్లో బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని, అధికార సమీకరణాలను పూర్తిగా మార్చివేసే అవకాశం ఉంది. ఈ కుల గణన నివేదిక తెలంగాణలో బీసీల రాజకీయ భవిష్యత్తును ఎలా ప్రభావితం చేయగలదో ఇక్కడ విశ్లేషణాత్మకంగా చూద్దాం.

### 1. సామాజిక బలాబలాలు - కొత్త లెక్కలు

ఇంతకాలం అంచనాలకే పరిమితమైన బీసీ జనాభా, ఈ అధికారిక సర్వేతో ఖచ్చితమైన రూపం దాల్చింది. రాష్ట్రంలోని ప్రధాన సామాజిక వర్గాల జనాభా నిష్పత్తి ఇలా తేలింది:

| సామాజిక వర్గం | జనాభా శాతం (అధికారిక డేటా) |
|---|---|
| వెనుకబడిన తరగతులు (BC) : | 56.36% |
| షెడ్యూల్డ్ కులాలు (SC) | 17.42% |
| షెడ్యూల్డ్ తెగలు (ST) | 10.43% |
| అగ్రవర్ణాలు / ఓసీ (OC) | 15.79% |
| (ఇందులో రెడ్డి సామాజికవర్గం | 4.8%) |
| కుల రహిత గుర్తింపు (No Caste) | 4.0% |

బీసీలలో అత్యధికంగా షేక్ ముస్లింలు (7.9%), ముదిరాజ్లు (7.4%), యాదవులు (5.7%), గౌడ్లు (4.6%), మున్నూరు కాపులు (3.9%) ఉన్నట్లు ఈ సర్వే స్పష్టం చేసింది. 4.8 శాతం ఉన్న రెడ్డి సామాజికవర్గం లేదా 0.4 శాతం ఉన్న వెలమ సామాజిక వర్గం చట్టసభలను ఏలు తుం టే, 56.36 శాతం ఉన్న బీసీలు కేవలం 16 శాతం సీట్లకే పరిమితం కావడం ఎంతటి తీవ్రమైన అసమతుల్యతో ఈ సంఖ్యలు స్పష్టంగా నిరూపించాయి.

### 2. రాజకీయ ప్రాతినిధ్యంలో రాబోయే గుణాత్మక మార్పులు

ఈ డేటా ఆధారంగా బీసీ సామాజికవర్గం రాజకీయంగా సాధించబోయే మార్పులను 4 ప్రధానాంశాలుగా విభజించవచ్చు:

**ఎ. స్థానిక సంస్థల రిజర్వేషన్లపై లీగల్ క్లారిటీ (దిగువ స్థాయి అధికారం)**

గతంలో పంచాయతీ రాజ్, మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వే షన్లను 34 శాతం నుండి 22 శాతానికి తగ్గించినప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాల (50% రిజర్వేషన్ల పరిమితి) సాకు చూపారు. అయితే, ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీల మొత్తం జనాభా దాదాపు 84 శాతానికి పైగా ఉందని శాస్త్రీయంగా తేలింది. ఈ డేటాతో 50 శాతం పరిమితిని సవాలు చేస్తూ స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం కనీసం 42 శాతం వరకు రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేయడానికి చట్టపరమైన పునాది దొరికింది. ఇది గ్రామ, మండల స్థాయిలో వేలాది మంది కొత్త బీసీ నాయకులను తయారు చేస్తుంది.

**బి. టికెట్ల కేటాయింపులో పార్టీలపై "నైతిక, సామాజిక" ఒత్తిడి**

ఇంతకాలం ఆధిపత్య కులాల నాయకత్వాలు "గెలుపు గుర్రాలు" లేదా ఆర్థిక బలం అనే కారణాలు చెప్పి బీసీలకు టికెట్లు నిరాకరించేవి. ఏ నియోజకవర్గంలో ఏ బీసీ ఉప-కులం ఎంత శాతంలో ఉందో క్లిష్టమైన డేటా ఇప్పుడు బహిరంగంగా ఉంది (ఉదాహరణకు ముదిరాజ్ లేదా యాదవ ఓటర్ల సంఖ్య స్పష్టంగా తెలుస్తుంది). దీనివల్ల రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో బీసీ అభ్యర్థులకే టికెట్లు ఇవ్వాలని కుల సంఘాలు గట్టిగా ఒత్తిడి తీసుకురాగలవు. ఏ పార్టీ అయితే ఎక్కువ బీసీ సీట్లు ఇస్తుందో, ఆ పార్టీ వైపే బీసీ ఓటు బ్యాంక్ ఏకమొత్తంగా తిరిగే ప్రమాదం ఉందని ప్రధాన పార్టీలు భయపడక తప్పదు.

**సి.లబ్ధిదారుల (Beneficiaries) నుండి శాసనాధికారులుగా (Rulers) మార్పు**

గత ప్రభుత్వాలు బీసీలను కేవలం 'గొర్రెల పంపిణీ', 'చేనేత బంధు', ఉచిత చేపపిల్లల పంపిణీ వంటి సబ్సిడీ పథకాలతో సరిపెట్టి, ఓటు బ్యాంకుగా వాడుకున్నాయి. "మాకు సబ్సిడీలు వద్దు... చట్టసభల్లో సీట్లు, బడ్జెట్ నిర్ణయాధి కారం కావాలి" అనే డిమాండ్ బలపడుతుంది. ఆత్మగౌరవ భవనాల కంటే అసెంబ్లీలో సీట్లకు ప్రాధాన్యత ఇవ్వాలనే పొలిటికల్ అవేర్నెస్ (రాజకీయ స్పృహ) క్షేత్రస్థాయిలో యువతలోకి బలంగా వెళ్తుంది.

**డి. బీసీ అంతర్గత సమీకరణాలు-ఉప-కులాల ఐక్యత**

సర్వే నివేదిక ప్రకారం బీసీలలోని నిర్దిష్ట కులాల (ఉదాహరణకు 7.4% ఉన్న ముదిరాజ్‌లు) బలం స్పష్టంగా తేలింది. ఇంత కాలం బీసీలలోని పెద్ద కులాలకే ప్రాధాన్యత దక్కుతుందనే అసంతృప్తి ఉండేది. అయితే, జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ (IEWG) నివేదిక ప్రకారం, బీసీలలోని అత్యంత వెనుకబడిన వర్గాల (MBC) స్థితిగతులు కూడా వెలుగులోకి వచ్చాయి. దీనివల్ల బీసీలలో అంతర్గత ఏకీకరణతో పాటు, ఎంబీసీలకు ప్రత్యేక కోటా లేదా ప్రాతినిధ్యం ఇవ్వాలనే డిమాండ్లు పెరిగి, ఉద్యమాలు మరింత వ్యవస్థీకృతం అవుతాయి.

### 3. ఎదురయ్యే సవాళ్లు

డేటా వచ్చినంత మాత్రాన రాత్రికి రాత్రే మార్పు రాదు. దీనికి కొన్ని అవరోధాలు కూడా ఉన్నాయి:

**కేంద్ర పరిమితులు:** జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు పెంచాలంటే రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చడం లేదా పార్లమెంట్‌లో చట్టం చేయడం అవసరం. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ వైరుధ్యాలు రావచ్చు.

**ఆధిపత్య వర్గాల ప్రతివ్యూహాలు:** బీసీల ఐక్యతను దెబ్బ తీయడానికి అగ్రవర్ణ రాజకీయ శక్తులు ఉప-కులాల మధ్య మళ్లీ చిచ్చుపెట్టే లేదా కొత్త సంక్షేమ పథకాల ఆశ చూపే వ్యూహాలను అమలు చేయవచ్చు. తెలంగాణ కుల గణన కేవలం ఒక జనాభా లెక్కల పట్టిక కాదు; ఇది ఒక సామాజిక ఎక్స్-రే. 56.36 శాతం ఉన్న బీసీల శతాబ్దాల నాటి రాజకీయ అణచివేతకు ఈ గణాంకాలు ఒక తిరుగులేని సాక్ష్యంగా నిలిచాయి. రాబోయే కాలంలో ఈ డేటాను ఆయుధంగా చేసుకుని, హక్కుల కోసం పోరాడే సరికొత్త, చైతన్యవంతమైన బహుజన నాయకత్వం తెలంగాణలో ఉద్భవించవలసిన ఆవశ్యకతం ఉన్నది.

తెలంగాణ బహుజనులు మూగప్రేక్షకులు కాదు, ఈ సమాజాన్ని నడిపించే మూలాధారమైన శక్తి! శతాబ్దాల అణచివేతను చీల్చి, సంఖ్యాబలాన్ని రాజకీయ అధికారంగా మలచే సమయం వచ్చింది. బీసీ యువతరం "కలం-గళం-కదలిక" ఒకే నినాదంగా మారాలి: 'లబ్ధిదారులు కాదు, పాలకులు కావాలి!' ఉప-కులాల గోడలను కూల్చి, బహుజన మహాకూటమిగా ఏకమైతేనే మన హక్కులు మనకు దక్కుతాయి. ఈ గడ్డపై బహుజన సింహగర్జన ప్రతిధ్వనిస్తే, ఆధిపత్య కులాల కోటలు కూలిపోతాయి. తెలంగాణ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. ఇప్పుడు బహుజనులు సమరశంఖం పూరించే సమయం, బహుజనులు తెలంగాణలో రాజ్యాధికారాన్ని శాసించే సమయం!"

# వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

## - రైతులకు ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సూచన




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖమ్మం, జూన్ 11 : వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సూచించారు. కూసుమంచి మండలంలోని నేలపట్ల గ్రామంలో చిట్టచివరి ఆయకట్టు ప్రాంత రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని పంటల ఎంపిక, సాగు విధానాలపై మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షపాతం అనిశ్చితంగా ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, పెసర, మినుము వంటి అపరాల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశం ఉన్నందున పత్తి సాగు చేసే రైతులు అధిక సాంద్రత పద్ధతిని అనుసరించాలని, వరి సాగు చేసే రైతులు నేరుగా వెదజల్లే విధానంలో స్వల్పకాలిక రకాలను ఎంచుకోవడం మంచిదని తెలిపారు. పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల నేల సారవంతత దెబ్బతింటుందని, పర్యావరణానికి హాని కలుగుతుందని వివరించారు. అవసరానికి అనుగుణంగా మాత్రమే యూరియా, ఇతర ఎరువులను వినియోగించాలని సూచిస్తూ నానో ఎరువుల ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50 శాతం రాయితీతో పచ్చిరొట్ట ఎరువులు సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని, రైతులు వాటిని వినియోగించుకోవాలని కోరారు. అలాగే పామాయిల్ సాగు అవకాశాలపై కూడా వివరించారు. పత్తి విత్తనాలు వేసే రైతులు సరైన వర్షపాతం నమోదైన తర్వాతే విత్తనాలు విత్తాలని, తగిన తేమ లేకుండా విత్తనాలు వేస్తే అవి కుళ్లిపోయి రైతులకు అదనపు భారం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. రైతులు లైసెన్స్ కలిగిన విక్రేతల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు రసీదులు, ఖాళీ విత్తన సంచులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం కూసుమంచి గ్రామంలోని పలు విత్తన దుకాణాలను టాస్క్‌ఫోర్స్ బృందంతో కలిసి తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి, నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, నీటిపారుదల శాఖ సహాయ ఇంజనీర్ నవీన్, నేలపట్ల గ్రామ సర్పంచ్ శోభన్ బాబు, ఉపసర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక, జానీ, రవీందర్ తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పద్ధతులతో చేపల పెంపకం చేపడితే దిగుబడులు రెట్టింపు

## మత్స్యకారులకు శిక్షణ కార్యక్రమంలో నిపుణుల సూచనలు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖమ్మం, జూన్ 11 : శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను అనుసరించి చేపల పెంపకం చేపడితే దిగుబడులను గణనీయంగా పెంచుకోవచ్చని మత్స్య పరిశోధన స్థానం పాలేరు సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ ఎం. శ్యాంప్రసాద్ అన్నారు. చేపల పెంపకం మరియు యాజమాన్య పద్ధతులపై గురువారం పాలేరులోని జలాశయం వద్ద నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు చెందిన వివిధ మండలాల నుంచి 25 మంది మత్స్యకారులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా మంచినీటి చేపలకు రోజురోజుకు డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. తెలంగాణలో ఉన్న విస్తారమైన మంచినీటి వనరులను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు ఆధునిక, శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా చేపల ఉత్పత్తిని రెట్టింపు చేసుకోవచ్చన్నారు. రాష్ట్రాన్ని చేపల ఉత్పత్తిలో ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మత్స్యకారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలపై కూడా ఆయన అవగాహన కల్పించారు. మత్స్య శాస్త్రవేత్త బి. రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రం మరియు దేశంలో మత్స్యరంగ ప్రస్తుత పరిస్థితులు, నీటి వనరుల వినియోగం, భవిష్యత్ అవకాశాలపై వివరించారు. జలాశయాల్లో పెరిగే వివిధ రకాల నీటి కలుపు మొక్కలను నిర్మూలించడం ద్వారా చేపల ఉత్పత్తిని పెంచుకోవచ్చని సూచించారు. యువ నిపుణురాలు బి. దివ్య మాట్లాడుతూ, జలాశయాల్లో పెంపకానికి అనువైన చేపల జాతుల ఎంపికపై అవగాహన కల్పించారు. రోహు, బొచ్చె, బంగారు తీగ, ఫంగాస్, పులస తదితర చేపల జాతులను పెంచడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. మత్స్యకారులకు చేపల పెంపకంలో ఆధునిక సాంకేతికత, యాజమాన్య పద్ధతులు, చేపల ఎంపిక, ఉత్పత్తి పెంపు అంశాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం మత్స్యకారుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించేందుకు దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.

# పెంబి మండలం గ్రామాల అభివృద్ధికి చర్యలు : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్, జూన్ 11: నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకున్నారు. ఇటిక్యాల తండా, కోలం గూడా, చాకిరేవు, గమ్మెన ఎంగ్లాపూర్, ధూందారి, చేర్యాల కడెం మండలంలోని మిద్దెచింతల, అల్లంపల్లి, ఇస్లాంపూర్, అద్దాల తిమ్మాపూర్, తదితర గ్రామాల్లో పర్యటించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఉన్న అడ్డంకులు తొలగించేలా తగు చర్యలు తీసుకునేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాలకు కమ్యూనికేషన్ వ్యవస్థ మెరుగు పరిచేలా రెవెన్యూ భూమిలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించేలా చొరవ చూపుతామని చెప్పారు. నాణ్యమైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మెరుగైన రోడ్డు రవాణా కల్పించేందుకు అవసరమైన చోట ఐరన్ బ్రిడ్జిలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని చెప్పారు. ఆయా గ్రామాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వివరించారు. ఎఎన్ఎం, ఆశాలు స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. నిరంతరం పరిశుద్ధ్య పనులు కొనసాగించాలన్నారు. కోలం గూడాలో మొక్కలు నాటారు. అక్కడ నుంచి రోడ్డు సౌకర్యం లేని పలు గ్రామాలకు ఎమ్మెల్యే, కలెక్టర్ లు అధికారులతో కలిసి బైక్ పై పలు గ్రామాలు తిరిగారు. గమ్మెన ఎంగ్లాపూర్ గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటు చేయనున్న ప్రదేశాన్ని పరిశీలించారు. టవర్ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన గ్రామ రైతు చిన్నయ్యను అభినందించారు. స్థలాన్ని వెంటనే బిఎస్ఎన్ఎల్ కు అప్పగించి, పనులు ప్రారంభం చేయించి, గ్రామస్తులకు మొబైల్ సిగ్నల్స్ సమస్యలు తీరుస్తామన్నారు. రాళ్ళవాగు పై ఐరన్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

**అధికారుల సమన్వయంతో ప్రజల సమస్యలు దూరం చేయాలి**



**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.**

పెంబి, కడెం మండలాలలోని పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరిష్కరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పెంబి, కడెం మండలాలలో ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, వంతెనలు, సెల్ టవర్లు, తదితర మౌలిక సదుపాయాల కల్పన పనుల్లో అటవీ నిబంధనల కారణంగా ఆలస్యం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే పలుమార్లు సమస్యల పరిష్కారం పై అధికారులతో సమావేశాలు నిర్వహించడంతోపాటు, రెవెన్యూ శాఖ మంత్రి తో కూడా సమస్యల ప్రస్తావన జరిగిందని అన్నారు. త్వరలోనే మరోసారి మంత్రిని కలిసి, అటవీ అనుమతుల కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. అటవీ అధికారులు తమ పరిధిలో ఉన్న అంశాల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని వివరించారు. అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజలందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఇస్లాంపూర్ గ్రామంలో గ్రామపంచాయితీ, అంగన్వాడి భవనాలు ప్రారంభించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి., డిపివో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, వివిధ శాఖల అధికారులు స్థానిక గ్రామాల ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన తాగునీటి సరఫరా పునరుద్ధరణ

## - ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
## - అమృత్ పథకం నిధులతో వేగంగా సాగుతున్న నీటి పథకాల పనులు
## - కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, జూన్ 11: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించినట్లు మేయర్ మూడ్ గణేష్ తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి సమస్యను తక్షణమే పరిష్కరించినట్లు పేర్కొన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29 డివిజన్లకు తాగునీరు సరఫరా చేసే ఇల్లందు క్రాస్‌రోడ్డు ఫిల్టర్‌బెడ్‌లో విద్యుత్ సరఫరాకు ఉపయోగించే ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతినడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న మేయర్ గురువారం ఫిల్టర్‌బెడ్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. అక్కడ జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు పూర్తి కావడానికి సమయం పట్టే అవకాశం ఉండటంతో, ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఖమ్మం నుంచి తాత్కాలికంగా మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను తెప్పించి ఏర్పాటు చేయించారు. దీంతో తాగునీటి సరఫరా తిరిగి పునరుద్ధరించబడిందని మేయర్ తెలిపారు. ప్రస్తుతం మరమ్మతులకు గురైన పాత ట్రాన్స్‌ఫార్మర్‌ను పూర్తిస్థాయిలో బాగు చేసి త్వరలోనే తిరిగి అమర్చనున్నట్లు వెల్లడించారు.

భవిష్యత్తులో నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషితో కొత్తగూడెం కార్పొరేషన్‌కు అమృత్ పథకం కింద నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఆ నిధులతో తాగునీటి పథకాలతో పాటు పలు మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. పనులు పూర్తయిన అనంతరం పట్టణ ప్రజలకు మరింత మెరుగైన తాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. మేయర్ వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యంతో కార్మికులకు తిప్పలు

## - పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి
## - లేకపోతే నిరవధిక సమ్మె తప్పదు - ఏఐటీయూసీ హెచ్చరిక




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, జూన్ 11: సింగరేణి సంస్థలో కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కాకపోవడానికి రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ జోక్యమే ప్రధాన కారణమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు తీవ్రంగా ఆరోపించారు. కార్మిక సంక్షేమం, సంస్థ అభివృద్ధి, ఉద్యోగ అవకాశాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తుండటంతో సింగరేణి తీవ్ర నష్టాలను ఎదుర్కొంటోందని విమర్శించారు. గురువారం కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి మాట్లాడుతూ, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యలు పరిష్కారం కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మెడికల్ బోర్డు కేసులు, అలియాస్ పేర్ల మార్పు, పెర్క్స్‌పై ఆదాయపు పన్ను తొలగింపు, సొంత ఇంటి స్థలాల కేటాయింపు వంటి అంశాలపై పలుమార్లు చర్చలు జరిగినప్పటికీ ఎలాంటి పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ ఫిట్‌గా గుర్తించిన డిపెండెంట్లకు వెంటనే నియామక ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉండగా, రాజకీయ జోక్యంతో ఆ ప్రక్రియ ఉద్దేశపూర్వకంగా ఆలస్యం అవుతోందని ఆరోపించారు. దీంతో వందలాది మంది డిపెండెంట్లు ఉద్యోగాల్లో చేరకుండా నిరీక్షించాల్సి వస్తోందని, పదవీ విరమణ పొందిన కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగంలో చేరాల్సిన కీలక సమయాన్ని కోల్పోవడం వల్ల డిపెండెంట్లు సర్వీసుతో పాటు నెలల తరబడి వేతనాలను కూడా నష్టపోతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ. 56 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిధులు అందకపోవడం వల్ల సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు, ఆధునీకరణ పనులు, కొత్త పెట్టుబడుల ప్రణాళికలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు. ఒకవైపు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలని ఒత్తిడి చేస్తూ, మరోవైపు సంస్థకు అవసరమైన సహకారం అందించకపోవడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. సింగరేణి భవిష్యత్తుకు కీలకమైన కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, కొత్త గనుల ప్రారంభం, ఉద్యోగ అవకాశాల విస్తరణ వంటి అంశాలపై ప్రభుత్వం మౌనం పాటిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థ విస్తరణ జరగకపోతే భవిష్యత్ తరాలకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయని హెచ్చరించారు. యూనియన్‌తో జరిగిన అధికారిక సమావేశాల్లో అంగీకరించిన అనేక డిమాండ్లను కూడా రాష్ట్ర ప్రభుత్వ జోక్యం కారణంగా యాజమాన్యం అమలు చేయడం లేదని మండిపడ్డారు. సింగరేణిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కార్మిక వర్గం ఇక మౌనంగా ఉండబోదని స్పష్టం చేసిన నాయకులు, పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు దిగేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కార్మికుల హక్కులు, సింగరేణి భవిష్యత్ పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటానికి అన్ని కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, కార్మికులు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా శాఖ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు, కార్పొరేట్ శాఖ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి, ఉపాధ్యక్షులు క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శులు గట్టయ్య, రాము, కార్యవర్గ సభ్యులు సందబోయిన శ్రీనివాస్, నాగయ్య, నితిన్, పిట్ కార్యదర్శులు ఎం.ఆర్.కే. ప్రసాద్, కమల్, రమేష్, సీనియర్ నాయకుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## - డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



ఖమ్మం, జూన్ 11 : ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉం దని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలను స్వయంగా కలుసుకుని వారి వినతులను తెలుసుకున్న నూతి సత్యనారాయణ గౌడ్, అందిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలుగుతోందన్నారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సహకారంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని ప్రాధాన్యతతో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గాలు చూపేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సయ్యద్ గౌస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు తూములూరి లక్ష్మీనరసింహారావు, మలీదు హైమావతి, కిలారు అనిల్, కల్వకుంట్ల గోపాల్, ముక్రం అలీ ఖాన్, కొట్టే రాజశేఖర్, దేవత్ శంకర్ నాయక్, యాసబోయిన శ్రీశైలం, నాగటి చంద్రశేఖర్, చింతమల్ల రవి, నర్రా భద్రకాళి, ఆజ్గర్, పువ్వాడ పార్థసారథి, వెంకట్రావు నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## - పోలీసులకు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ దుర్గం రాధ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జయశంకర్-భూపాలపల్లి, జూన్ 11 : తనపై సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి మున్సిపాలిటీ 26వ వార్డు కౌన్సిలర్ దుర్గం రాధ పోలీసులను కోరారు. ఈ మేరకు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆమె, ఈ నెల 10న పట్టణంలోని కృష్ణ కాలనీ క్వార్టర్స్‌లో మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో 7వ, 26వ వార్డులకు సంబంధించిన ప్రజాపాలన ప్రగతి సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి కొందరు బీఆర్ఎస్‌కు చెందిన మహిళలు హాజరై తమపై దుష్ప్రచారం చేశారని, సమావేశానికి సంబంధించిన వీడియోలను వాస్తవాలకు విరుద్ధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేశారని ఆరోపించారు. ప్రచారంలో ఉన్న వీడియోలు వక్రీకరించబడినవని, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రచారం జరుగుతోందని పేర్కొన్నారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వ్యక్తులను గుర్తించి, వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కౌన్సిలర్ దుర్గం రాధ కోరారు.



# మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సమీక్ష

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వికారాబాద్, జూన్ 11 : కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలోని వికారాబాద్, పరిగి, కొడంగల్, తాండూర్ మున్సిపాలిటీల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పన, ప్రజా సేవల అమలుపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మున్సిపల్ అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో చేపడుతున్న రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పార్కులు, తాగునీటి సరఫరా తదితర పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల శుభ్రత, నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షా కాలం వస్తున్నందున శానిటేషన్ పై దృష్టి పెట్టాలని, ఫాగింగ్ మిషన్లు, బ్లీచింగ్ పౌడర్ ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని, మున్సిపల్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్పిసిఇఓ సుధీర్, ఆయా మున్సి పాలిటీల కమిషనర్లు, విక్రమ్ సింహ రెడ్డి, బలరాం నాయక్, మల్లేష్, రాకేష్ రెడ్డి,ఇంజినీరింగ్ అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే మురళి నాయక్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మహబూబాబాద్ టౌన్, జూన్ 11: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ గురువారం తన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ సుందరీకరణ, ప్రధాన రహదారులు, సెంట్రల్ లైటింగ్, పార్కుల అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్య నిర్వహణ, వ్యర్థాల సేకరణ, దోమల నివారణ చర్యలను పటిష్టం చేయాలని సూచించారు.ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని, నిలిచిపోయిన సీసీ రోడ్లు మరియు ఇతర సివిల్ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. వార్డుల వారీగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రభుత్వ నిధులు సద్వినియోగం అయ్యేలా నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని పేర్కొన్నారు.సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే మురళి నాయక్**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో జిల్లా జెడ్పీ సీఈఓ పురుషోత్తం, ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేయడం లక్ష్యమని తెలిపారు. మొదటి విడతలో సాంకేతిక కారణాలు, లబ్ధిదారుల వివరాల్లో మార్పుల వల్ల ఎదురైన చెల్లింపు సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు.అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని, రెండో విడత ఇళ్ల కేటాయింపులో అవినీతికి తావులేకుండా అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షించాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి అర్హ పేద కుటుంబానికి ఇల్లు అందేలా పనిచేయా లని, ఇందిరమ్మ ఇళ్లకు నిర్దేశించిన రంగులు తప్పనిసరిగా వేయాలని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా జెడ్పీ సీఈఓ పురుషోత్తం, వివిధ మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## గూడు లేని పేదల ఇందిరమ్మ ఇంటితో చేయూత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



రామగుండం, జూన్ 11 : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో ఇల్లు లేని పేదలకు గూడు నీడ కల్పించాలనే లక్ష్యంతో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌రాజ్ ఠాకూర్ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారు. అయితే చేతిలో చిల్లి గవ్వలేని నిరుపేద కుటుంబాలు ఇంటి నిర్మాణం ప్రారంభించే స్తోమత లేకపోవడంతో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆకెనపల్లి సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ కాంట్రాక్టర్ చేత ఇంటి నిర్మాణాలను చేయిస్తూ చేయూత నివ్వడం గూడు లేని పేదల బతుకులకు కొండంత అండగా నిలుస్తోంది. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా ఇంటి నిర్మాణం పూర్తి చేయించేందుకు సహకరిస్తున్న సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజు ఠాకూర్ లకు ఆకెన పల్లి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపారు.



## పదవీ విరమణ పొందిన ఉద్యోగికి ఘన సన్మానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్–భూపాలపల్లి, జూన్ 11 : సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని సివిల్ విభాగంలో పంపు ఆపరేటర్ గా సేవలందించిన జీదర శ్రీనివాసరావు ఇటీవల పదవీ విరమణ పొందారు. మే 31న పదవీ విరమణ చేసిన ఆయనను గురువారం తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఆయన సంస్థకు అందించిన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన చూపిన క్రమ శిక్షణ, అంకితభావం ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ బ్రాంచి నాయకుడు బోయిన వెంకటస్వామి, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, గుండా రమేష్, యాల రవి తదితరులు పాల్గొని పదవీ విరమణ పొందిన ఉద్యోగికి శుభాకాంక్షలు తెలిపారు.

## రైల్వే ప్రాజెక్టు కోసం భూ సేకరణ స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



నిర్మల్,జూన్ 11 : గురువారం భైంసా సబ్ కలెక్టర్ ఆధ్వర్యం లో రైల్వే, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి బాసర మండలంలోని నవేగావ్ రోడ్ వద్ద ప్రతిపాదిత భూ సేకరణ ప్రాంతాన్ని సంయుక్తం గా పరిశీలించారు. పరిశీలన సందర్భంగా సంబంధిత సర్వే నంబ ర్లు, భూ విస్తీర్ణం, ప్రస్తుత భూ పరిస్థితులు, రైల్వే ప్రాజెక్టు కోసం అవసరమైన భూమికి సంబంధించిన అంశాలను అధికారులు పరిశీలించారు. తదుపరి చర్యల కోసం సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు.


## అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే అక్రీడిటేషన్ కార్డులు జారీ

### - అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జగిత్యాల, జూన్ 11 : జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆన్లైన్‌లో సమర్పించిన దరఖాస్తులను కమిటీ సభ్యులు గురువారం సమగ్రంగా పరిశీలించి, అర్హులైన వర్కింగ్ జర్నలిస్ట్ లకు అక్రీడిటేషన్ కార్డుల జారీకి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా త్వరలో పూర్తి స్థాయిలో అక్రీడిటేషన్ కార్డులు అందించనున్నట్లు అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ (స్థానిక సంస్థలు), డిపీఆర్ఓ వంగరి శ్రీదర్, కమిటీ సభ్యులు పునుగోటి శ్రీ రంగా రావు, చీటీ శ్రీనివాస్ రావు, అబ్దుల్ ఆదిల్, గంగుల రాంగోపాల్, ద్యావర సంజీవ రాజు, కర్నె సంతోష్, దొమ్మటి అంజు గౌడ్, ప్రవీణ్ కుమార్, సిరిసిల్ల వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## కథలాపూర్ మండల గ్రామాల్లో మన బడి - మన బాధ్యత' కార్యక్రమం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, జూన్ 11 : ఈనెల 15,వ తేదీన పాఠశాలలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రధానమంత్రి 12 ఏళ్ల సేవా స్ఫూర్తితో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు గురువారం కథలాపూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో'మన బడి – మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసి, 13,వ తేదీన అన్నీ ప్రభుత్వ పాఠశాలలను నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి శుభ్రం చేయాలని మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నీ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇజ్రాయెల్‌లో కేర్‌గివర్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, జూన్ 11 : తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇజ్రాయెల్‌లో లిహోమ్ బేస్డ్ కేర్‌గివర్‌లి ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ ఉద్యోగాలకు మహిళలకు 90 శాతం, పురుషులకు 10 శాతం అవకాశాలు కల్పించనున్నారు. అభ్యర్థుల వయస్సు 25 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి. ఏఎన్ఎం, జిఎన్ఎం, ఎంపీహెచ్ డబల్యూ , డిప్లొమా ఇన్ పేషెంట్ కేర్, బి ఎస్ స్సీ నర్సింగ్ అర్హతలతో పాటు కనీసం రెండేళ్ల నర్సింగ్ అనుభవం ఉండాలి. ఇంటర్మీడియట్ స్థాయి ఆంగ్ల భాషా పరిజ్ఞానం తప్పనిసరి.ఎంపికైన వారికి నెలకు సుమారు 5880 యన్ఐఎస్ (దాదాపు 2,000 అమెరికన్ డాలర్లు లేదారూ.1.93 లక్షలు) వేతనం లభించనుంది. ప్రారంభ ఒప్పంద కాలం రెండు సంవత్సరాలు. ఆసక్తి గల అభ్యర్థులు 9440052081, 9440051763, 9440052592, 9440049645లి నంబర్లలో సంప్రదించవచ్చు. అలాగే తమ బయోడేటాను tomcomglobal@gmail.comకు పంపాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు.

## బొగ్గు పెన్షన్ పెంపు, రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు కల్పించాలి

### - కేంద్ర మంత్రులకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



హైదరాబాద్, జూన్ 11 : బొగ్గు గని పెన్షన్ దారులకు పెన్షన్ పెంపుతో పాటు సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర బొగ్గు శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దుబే, సింగరేణి డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పోట్రూకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రస్తుత ధరల పెరుగుదల నేపథ్యంలో బొగ్గు గని పెన్షన్ దారుల కనీస పెన్షన్‌ను గణనీయంగా పెంచి వారికి ఆర్థిక భద్రత కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు సీపీఆర్ఎంఎస్ కార్డుల ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు గుర్తింపు పొందిన ఆసుపత్రుల సంఖ్యను పెంచాలని కోరారు. వైద్య బిల్లుల రీయింబర్స్‌మెంట్ ప్రక్రియను సరళీకృతం చేసి, త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రామచందర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, ఉపాధ్యక్షుడు కంచె బీరయ్య, కోశాధికారి మేదూరి విజయబాబు పాల్గొన్నారు. బొగ్గు పెన్షన్ దారులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని అసోసియేషన్ నాయకులు కోరారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట

### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ములుగు (గోవిందరావుపేట), జూన్ 11 : గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు ప్రజా ప్రభుత్వం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం గోవిందరావుపేట మండలంలోని లక్నవరం గ్రామంలో మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలోని ఆరు మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.మహిళా సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా నిలుస్తున్నాయని, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను మరింతగా సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి సీతక్క తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి,గోవిందరావుపేట గ్రామ సర్పంచ్,మహిళా సంఘాల సభ్యులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో లాడ్జీలు, బస్టాండ్లలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




భద్రాద్రి–కొత్తగూడెం, జూన్ 11 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున భద్రాచలం పట్టణంలో పోలీసులు విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాత్రి 12.30 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు లాడ్జీలు, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అనుమానిత వ్యక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించే లక్ష్యంతో ఈ తనిఖీలు నిర్వహించినట్లు భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ తెలిపారు. పట్టణంలోని మొత్తం 62 లాడ్జీలతో పాటు బస్టాండ్ పరిసరాలను ఫింగర్ ప్రింట్ పరికరాలు, డాగ్ స్క్వాడ్ బృందాల సహాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సోదాల సందర్భంగా లాడ్జీల యజమానులు, మేనేజర్లు, సిబ్బంది వివరాలను సేకరించి, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజ్‌ను కనీసం రెండు నెలల పాటు భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే లాడ్జీల వెలుపల రహదారిపై వాహనాల రాకపోకలు స్పష్టంగా రికార్డు అయ్యేలా కెమెరాలను అమర్చాలని ఆదేశించారు. ప్రజల భద్రత కోసం ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని డీఎస్పీ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్‌కు సిద్ధంగా ఉండాలి

### వ్యవసాయ అధికారులకు ఎమ్మెల్యే మురళి నాయక్ సూచన

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మహబూబాబాద్ టౌన్, జూన్ 11: మహబూబాబాద్ నియోజకవర్గ స్థాయి వ్యవసాయ అధికారులతో గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ, రానున్న ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు రైతులకు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడంతో పాటు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు.వానాకాలం సాగుపై రైతులకు అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, పంట కోతల అనంతరం పొలాల్లో మిగిలిన అవశేషాలను తగలబెట్టడం చట్టరీత్యా నేరమని రైతులకు వివరించాలని తెలిపారు. అలాంటి చర్యల వల్ల భూసారం దెబ్బతింటుందని, పర్యావరణానికి హాని కలుగుతుందని చెప్పారు.వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి సాగుకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేయాలని, రైతులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డిఏఓ విజయ్ చంద్ర, ఏడీ శ్రీనివాస్, వివిధ మండలాల వ్యవసాయ అధికారులు (ఏఓ లు), వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు) పాల్గొన్నారు.

## భద్రతతోనే ఉత్పాదకత సాధ్యం : జీఎం రాజేశ్వర్ రెడ్డి

### కేటీకే ఓసీ--3 ప్రాజెక్ట్‌లో నూతన 12 టన్నుల క్రేన్ ప్రారంభం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్–భూపాలపల్లి, జూన్ 11: ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలంటే భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉం దని సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. భద్రతను నిర్లక్ష్యం చేయకుండా సమన్వయంతో పనిచేస్తేనే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. స్థానిక కేటీకే ఓసీ–3 ప్రాజెక్ట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏసీఈ కంపెనీకి చెందిన 12 టన్నుల క్రేన్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గనుల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆధునిక యంత్రసామగ్రి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రాజెక్ట్ బృందం సమన్వయంతో పని చేసి ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రాజెక్ట్ పనితీరు మరింత మెరుగుపడేలా అవసరమైన మార్గదర్శకాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వి. రాజారావు, ప్రాజెక్ట్ అధికారి బిక్షమయ్య, ప్రాజెక్ట్ మేనేజర్ రాంబాబు, ఓపెన్ కాస్ట్ ఆపరేషన్స్ మేనేజర్ సంపత్, ప్రాజెక్ట్ ఇంజనీర్ బి. శ్రీనివాస్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే గుర్తింపు కార్మిక సంఘాల ప్రతినిధులు, పిట్ సెక్రటరీలు, ఉద్యోగులు హాజరయ్యారు. నూతన 12 టన్నుల క్రేన్ ప్రారంభం ప్రాజెక్ట్‌లో కార్యనిర్వహణ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు ఉత్పాదకత లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

## ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి



- విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- విద్యను వ్యాపారంగా మార్చిన యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు షాహిద్, అజిత్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి–కొత్తగూడెం, జూన్ 11 : జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. ఫీజుల దోపిడీని తక్షణమే నియంత్రించి, విద్యా హక్కు చట్టాన్ని జిల్లాలో కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అదనపు జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎస్.కే. షాహిద్, జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ, జిల్లాలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ముందస్తు ప్రవేశాల పేరుతో విద్యార్థులు, తల్లిదండ్రులను ఒత్తిడికి గురిచేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు, టైలు, బెల్టులు, యూనిఫారాలు, షూలను అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నారని విమర్శించారు. విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా నిర్వహిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాన్ని కలిగి ఉన్న నేపథ్యంలో ఇక్కడి పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం మోపడం అన్యాయమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి యథేచ్ఛగా సాగుతున్న విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని కోరారు. అలాగే విద్యా హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు ఇనపల్లి పవన్ సాయి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని కలిసిన ఇంజ మహేష్ మాదిగ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



యాదాద్రి భువనగిరి, జూన్ 11 : యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన మాదిగ ఉద్యోగుల సమైక్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఇంజ. మహేష్ మాదిగ హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని మంత్రికి అందజేసి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం పలు సామాజిక, సంక్షేమ అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు గంధమల్ల నవీన్ కుమార్, దేశపాండే భరత్, చింతిగారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారులకు కలెక్టర్ అభినందనలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జయశంకర్–భూపాలపల్లి, జూన్ 11:జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో విధులు నిర్వహించి బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్తున్న అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందనలు తెలియజేశారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో బదిలీపై జగిత్యాల జిల్లాకు వెళ్తున్న జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని, క్వాలిటీ కంట్రోల్ ఈఈగా నియమితులైన భూపాలపల్లి డివిజన్ ఈఈ బసవ ప్రసాద్, పరకాల ఉద్యాన అధికారిగా బాధ్యతలు స్వీకరించనున్న జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో ఆయా అధికారులు అందించిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వారు చూపిన నిబద్ధత అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా తమ కొత్త బాధ్యతల్లో అదే అంకితభావంతో పనిచేసి ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం అధికారులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేసి, జిల్లాలో పనిచేసిన అనుభవాలను స్మరించు కున్నారు.




## పర్యావరణ రక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం కీలకం


### - అసిస్టెంట్ సైంటిస్ట్ కనకజ్యోతి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, జూన్ 11 : 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రామగుండం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో గోదావరిఖని జ్యోతినగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులకు గురువారం పర్యావరణ పరిరక్షణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ సైంటిస్ట్ కనకజ్యోతి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల భూమి, నీరు, జీవ వ్యవస్థలకు కలిగే హానికారక ప్రభావాలను వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి బయోడిగ్రేడబుల్ వస్తు వులను ఉపయోగించాలని సూచించారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ పరిరక్షణ లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని విద్యార్థు లకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ కో–ఆర్డినేటర్ తిరుపతి, ఎన్‌జీసీ కో–ఆర్డినేటర్ అంజన్ కుమార్, ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద ట్యూబెక్టమీ కేసు

### - తిరుమల నర్సింగ్ హోమ్‌పై ఆకస్మిక తనిఖీ జరిపిన జిల్లా వైద్య అధికారి డా. రవి రాథోడ్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, జూన్ 11 : గూడూరు మండలంలోని తిరుమల నర్సింగ్ హోమ్‌లో అనుమానాస్పద ట్యూబెక్టమీ (కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స) జరిగినట్లు సమాచారం అందడంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రవి రాథోడ్ గురువారం తన బృందంతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భం గా చెన్నారావుపేట మండలానికి చెందిన లావుడియా జ్యోతిక కేసుకు సంబంధించిన ఆస్పత్రి రికార్డులు, కేస్ షీట్లు,ఇతర సంబంధిత పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు మహబూ బాబాద్ జిల్లా పరిధిలో లేదని వరంగల్ జిల్లా పరిధిలో ఉండటంతో పూర్తి వివరాల కోసం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.ప్రాథమిక విచారణలో అనుమానాస్పద అంశాలు గుర్తించబడటంతో ఆస్పత్రి లోని ఆపరేషన్ థియేటర్‌ను అధికారులు సీజ్ చేశారు. పూర్తి స్థాయి విచారణ అనంతరం తదుపరి చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ తనిఖీలలో ఇన్‌చార్జ్ పీవో ఎంహెచ్ఎన్ డా. విరాజిత, డిప్యూటీ డెమో రాజ్‌కుమార్, లోక్య, ప్రశాంత్, మనోహర్ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

### - మున్సిపల్ చైర్ పర్సన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి అహ్మద్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



ఆసిఫాబాద్, జూన్ 11 : జిల్లా కేంద్రంలోని ఏడవ వార్డులో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటా మని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకాష్, వైస్ చైర్ పర్సన్ ఎండి అహ్మద్ లు అన్నారు. గురువారం ఏడవ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కాలనీలో ఉన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఆరవ వార్డు కౌన్సిలర్ చిలువేరు వెంకన్న, బారాస నాయకులు అరవింద్, సాయి తదితరులు ఉన్నారు.



# యువతకు పరిశ్రమల సాధన కోసం దశలవారీ పోరాటం

**- "1000 పరిశ్రమల సాధన సమితి" ఏర్పాటు చేస్తాం**

**- "సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్" కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, జూన్ 11 : జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా త్వరలో "1000 పరిశ్రమల సాధన సమితి"ని ఏర్పాటు చేయనున్నట్లు "సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్" కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ ప్రకటించారు. యువత హక్కుల సాధన, ఉపాధి అవకాశాల విస్తరణ కోసం దశలవారీ పోరాటాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అనేక మంది ప్రతిభావంతులైన యువతీ యువకులు ఉపాధి అవకాశాల లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సమృద్ధిగా సహజ వనరులు, పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానిక యువతకు తగిన ఉపాధి అవకాశాలు దక్కడం లేదని విమర్శించారు.

జిల్లా సంపదపై తొలి హక్కు స్థానిక యువతకే ఉండాలని పేర్కొన్న ఆయన, పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలకు అనుబంధంగా చిన్న తరహా పరిశ్రమలు స్థాపించేందుకు యువతకు ప్రోత్సాహం, ఆర్థిక సహాయం అందించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వాలు ప్రతి ఏడాది పరిమిత స్థాయిలో సబ్సిడీ రుణాలు మంజూరు చేసి చేతులు దులుపుకుంటున్నాయని, పెద్ద స్థాయి పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునే యువతను వివిధ నిబంధనల పేరుతో నిరుత్సాహపరుస్తున్నాయని అన్నారు. నైపుణ్యం, సామర్థ్యం ఉన్న యువతకు కాకుండా ఆర్థికంగా బలమైన వారికి మాత్రమే బ్యాంకు రుణాలు అందుతున్నాయని విమర్శించారు. కొత్తగూడెం, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చే యువతకు ప్రభుత్వం ఉచితంగా స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. నూతన పరిశ్రమల స్థాపనకు యువతను చైతన్యపరుస్తూ ఉద్యమాలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని 1000 మంది యువతీ యువకులకు చిన్న తరహా పరిశ్రమల స్థాపన కోసం తక్షణమే సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, ఐదు నియోజకవర్గాల్లో పరిశ్రమలు స్థాపించాలనుకునే యువతకు ప్రభుత్వ స్థలాలను ఉచితంగా కేటాయించాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించి, స్థానిక యువతకు పారిశ్రామిక రంగంలో ప్రాధాన్యత కల్పించే విధానాలను అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం దశలవారీ పోరాట కార్యక్రమాలను త్వరలో ప్రకటిస్తామని జలాల్ తెలిపారు. నిరుద్యోగ యువత, మేధావులు, కార్మికులు, ప్రజాసంఘాలు పెద్దఎత్తున ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# పోలీసు కుటుంబాల సంక్షేమమే పోలీస్ శాఖ కర్తవ్యం

**- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి - బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందిన ఏఎస్సై కుటుంబానికి - రూ.1 లక్ష విడో కార్పస్ ఫండ్ చెక్కు అందజేత**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



వనపర్తి, జూన్ 11 : విధి నిర్వహణలో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు పోలీసుశాఖ అన్ని వేళలా అండగా నిలుస్తుందని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., తెలిపారు. పోలీసు కార్పస్ విడో ఫండ్ ద్వారా పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి సంక్షేమానికి కట్టుబడుతున్నామని పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ ఏడాది జనవరిలో బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా మృతి చెందిన పానుగల్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై రాందాస్ భార్య లావణ్యకు పోలీసు విడో కార్పస్ ఫండ్ కింద రూ.1 లక్ష చెక్కును జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమాన్ని పోలీసుశాఖ ప్రధాన బాధ్యతగా భావిస్తుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా వారికి అందాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరణించిన ఏఎస్సై కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఎస్పీ, వారి పిల్లల విద్యాభ్యాసంపై ఆరా తీశారు. కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్లు కూడా వీలైనంత త్వరగా అందేలా చర్యలు చేపట్టాలని కార్యాలయ పరిపాలన అధికారిని ఆదేశించారు. పోలీసు కుటుంబాల సంక్షేమం కోసం శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు నిరంతరం అందిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏఓ సునందన, సూపరింటెండెంట్ ఇంతియాజ్, మృత ఏఎస్సై రాందాస్ భార్య లావణ్య, కుమార్తె నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# వేంసూరు మండలంలో గాలివాన బీభత్సం



**- పిడుగుపాటు, నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు**

**- ఈదురుగాలులకు ఎగిరిపోయిన ధాన్యం గోదాం రేకులు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సత్తుపల్లి, జూన్ 11 : ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలో గురువారం కురిసిన గాలివాన తీవ్ర బీభత్సం సృష్టించింది. పిడుగుపాట్లు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో పాటు ధాన్యం గోదాంలకు నష్టం వాటిల్లింది. పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండలంలోని లచ్చన్నగూడెం గ్రామంలో ఇళ్ల సమీపంలో ఉన్న తాటి చెట్టుపై పిడుగు పడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అయితే అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. మర్లపాడు గ్రామంలోఈదురుగాలుల ధాటికి పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి నేలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఇదే గ్రామ సమీపంలో ఒక విద్యుత్ స్తంభం కూలిపోతున్న సమయంలో అక్కడి నుంచి ద్విచక్రవాహనంపై వెళ్తున్న యువకులు అప్రమత్తమై వెంటనే దూకడంతో పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. అలాగే భీమవరం గ్రామంలోని దేవిక ఆధునిక రైస్ మిల్లు వద్ద గాలివాన తీవ్ర ప్రభావం చూపింది. రేషన్ బియ్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి సరఫరా చేసే ఈ మిల్లు ప్రాంగణంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ధాన్య నిల్వ గోదాంపై అమర్చిన నాణ్యమైన రేకులు ఈదురుగాలుల ధాటికి ఎగిరిపోయాయి. దీంతో గోదాంలో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడిసిపోతుందనే ఆందోళన వ్యక్తమైంది. ధాన్యాన్ని కాపాడేందుకు అత్యవసరంగా పరదాలు కప్పినప్పటికీ, భారీ గాలులు, వర్షం కారణంగా పూర్తిస్థాయిలో రక్షించలేకపోయామని మిల్లు నిర్వాహకులు తెలిపారు. ఈఘటనలో భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు సమాచారం. మరోవైపు విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో పలు గ్రామాల్లో రాత్రి సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో చిన్నారులు, వృద్ధులు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉక్కపోత, చీకటి కారణంగా ప్రజలు అవస్థలు పడగా, విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతరాయంగా శ్రమించి సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. గాలివానల కారణంగా మండలంలోని పలు ప్రాంతాల్లో చెట్లు విరిగిపడటం, విద్యుత్ అంతరాయం ఏర్పడటం, ధాన్య నిల్వలకు నష్టం వాటిల్లడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పిడుగులు,ఈదురుగాలులసమయంలో తగిన జాగ్రత్తలుతీసుకోవాలనిఅధికారులు సూచించారు.



# ఓటర్ల జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, జూన్ 11 : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కీలక పాత్ర పోషించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో బీఎల్ఏలకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి సచిన్ సావంత్, మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, వివరాల సవరణ ప్రక్రియపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ అనంతరం ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసి, కార్యాచరణపై మార్గనిర్దేశం చేశారు.

# తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణలో ఆశా కార్యకర్తల పాత్ర కీలకం



**- సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి**

**- భద్రాద్రి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. తుకారామ్ రాథోడ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, జూన్ 11 : తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణలో ఆశా కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. తుకారామ్ రాథోడ్ అన్నారు. పాల్వంచ మండలంలోని జగన్నాథపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అంతర ఇంజెక్షన్, ఛాయ మాత్రలు, మాలా-ఎన్, మాలా-డి, నిరోధ్ వంటి తాత్కాలిక కుటుంబ నియంత్రణ సేవలను అర్హులైన దంపతులకు అందించి, పిల్లల మధ్య తగిన విరామం ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు. అధిక ప్రమాద లక్షణాలు ఉన్న గర్భిణులను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేయాలని, వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మాతృ మరణాలు, శిశు మరణాల రేటును తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి, అవసరం లేని శస్త్రచికిత్స ప్రసవాలను తగ్గించే దిశగా కృషి చేయాలని కోరారు. ప్రజలు సమతుల్య ఆహారం తీసుకోవాలని, "సరైన ఆహారం - ఆరోగ్యకర జీవనం" అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలని సూచించారు. వేసవిలో వడదెబ్బ నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రోజుకు తగినంత నీరు తాగాలని, అవసరం లేనప్పుడు మధ్యాహ్న వేళల్లో బయట తిరగవద్దని సూచించారు. ప్రతిరోజూ నడక, యోగా, వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, పరిశుభ్రత పాటించాలని కోరారు. వర్షాకాలంలో విరేచనాల వ్యాధుల నివారణ కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఐదేళ్లలోపు పిల్లలను పూర్తిగా గుర్తించి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చూడాలని ఆదేశించారు. బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి అర్హులైన బాలికలకు టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, శ్వాసకోశ, విరేచనాల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీరు నిల్వ ఉండకుండా చూడడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, తాగునీటిని శుద్ధి చేసి వినియోగించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. ప్రతాప్, డా. హరీష్, ఆరోగ్య పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పెన్షనర్లకు సత్వర సేవలు అందిస్తాం

**- జిల్లా ట్రెజరీ అధికారి ఎస్.పద్మ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, జూన్ 11 : పెన్షనర్లకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సత్వర సేవలు అందిస్తామని జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారిణి ఎస్.పద్మ అన్నారు. జిల్లా ట్రెజరీ అధికారిణిగా ఎస్.పద్మ పదవీ భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా, డివిజన్, మండలాల పెన్షనర్ల, సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పుష్ప గుచ్చాలు, సంఘాల మెమొంటోలు అందించి ఆమెను పట్టు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రెజరీ అధికారి పద్మ మాట్లాడుతూ గతంలో టీఎన్జీవో, రెవిన్యూ ఉద్యోగుల నేతగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, ప్రస్తుతం పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులుగా పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న హరి అశోక్ కుమార్ ను, వారి సంఘాల ప్రతినిధులను అభినందించారు. అనంతరం పెన్షనర్ల, సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. గతంలో జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారిణిగా విశిష్ట సేవలు అందించిన పద్మ మళ్ళీ జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారిణిగా భాద్యతలు స్వీకరించడంతో జిల్లాలోని ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు త్వరితగతిన పనులు జరుగుతాయన్నారు. ఏ.టి.వో ఎస్.మధు కుమార్, ఎస్.టి.వో లావణ్య, అసిస్టెంట్ రవిలు ఉద్యోగులకు, పెన్షనర్లకు విశిష్ట సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి, ఏటివో ఎస్.మధు కుమార్, ఎస్టీవో లావణ్య, అసిస్టెంట్ రవి,, సంఘాల నాయకులు బొల్లం విజయ్, వెల్ముల ప్రకాష్ రావు, గౌరిశెట్టి విశ్వనాథం, కే.సత్యనారాయణ, ఎం.డి.యాకూబ్, చంద్ర ప్రకాష్, సయ్యద్, యూసుఫ్, పబ్బా శివానందం, కుందేళ్ల మురళి, బి.రాజేశ్వర్, ఎం.డి.ఎక్బల్, కండ్లె గంగాధర్, దుబ్బేశం, బత్తుల శంకర్, వేణు గోపాల్, వజీర్, బొబ్బాటి కరుణ, అరిగెల విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలో దేశం ఆర్థిక సంక్షోభంలోకి నెట్టింది




**- రూపాయి విలువ పతనం.. ధరల భారం ప్రజలపై మోపారు**

**- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, జూన్ 11 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనలో దేశాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్. వీరయ్య ఆరోపించారు. ప్రజల జీవన పరిస్థితులు అస్తవ్యస్తంగా మారాయని, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం సీపీఎం జిల్లా కమిటీ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వీరయ్య మాట్లాడుతూ.. 2014లో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.58 ఉండగా ప్రస్తుతం రూ.96కు పడిపోయిందన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను భారీగా పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై భారాన్ని మోపారని విమర్శించారు. 2014లో లీటర్ పెట్రోల్ ధర రూ.56 ఉండగా ప్రస్తుతం రూ.110కు చేరిందని, ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర రూ.414 నుంచి రూ.965కు పెరిగిందని పేర్కొన్నారు. రైతాంగాన్ని దెబ్బతీసే మూడు వ్యవసాయ చట్టాలు, కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటీకరణకు పెద్దపీట వేశారన్నారు. దేశంలో మతోన్మాద దాడులు, దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులు పెరిగాయని, మీడియా గొంతు నొక్కి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. ఓటర్ల జాబితాల సవరణ పేరుతో బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజలు వాస్తవాలను గమనించి బీజేపీ పాలనను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌కు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించలేదని, భువనగిరి, వంగపల్లి, ఆలేరు, బీబీనగర్ రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. రైల్వే విస్తరణలో భూములు కోల్పోతున్న బాధితుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. బీజేపీ 12 ఏళ్ల పాలన వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు జిల్లావ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# లింగగూడెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**- గేదెను ఢీకొన్న ద్విచక్రవాహనం - ఇద్దరు యువకుల దుర్మరణం - మరో యువకుడికి స్వల్ప గాయాలు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సత్తుపల్లి, జూన్ 11: ఖమ్మం జిల్లా పెనుబల్లి మండల పరిధి లోని లింగగూడెం గ్రామ సమీపంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా, మరో వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ముగ్గురు యువకులు ఒకే ద్విచక్రవాహనంపై పెనుబల్లి నుంచి లింగగూడెం వైపు వెళ్తుండగా మార్గమధ్యంలో అకస్మాత్తుగా రోడ్డుపైకి వచ్చిన గేదెను ఢీకొట్టారు. దీంతో ద్విచక్రవా హనం అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో లింగ గూడెం గ్రామానికి చెందిన పద్దెం విష్ణు, ములకలపల్లి మండ లం కమలాపురం గ్రామానికి చెందిన మీడెం శివ తీవ్ర గాయాల కారణంగా అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడు ఇనుప గోపాల రావు స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయట పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ విషాద ఘటనతో లింగగూ డెం, కమలాపురం గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యుల రోదనలు స్థానికులను కలచివేశాయి. ప్రమాదానికి గల పూర్తి కారణాలను పోలీసులు దర్యాప్తు ద్వారా వెల్లడించనున్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు



**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, జూన్ 11 : మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని ఉసిరిక పల్లి గ్రామంలో పోతరాజుల బాలేష్ అనే రైతు తన నాలుగున్నర ఎకరాల పొలంలో సాగు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పంటలను,సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులు సాగు చేస్తున్న పంటలను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం రోజు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న వరి,కూరగాయలు, పండ్ల తోటలు,ఇతర పంటలను పరిశీలించి రైతుతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయడం అభినందనీయమన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు అందించడంలో సేంద్రియ వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రైతులు తయారు చేస్తున్న జీవామృతం,ఘన జీవామృతం,వర్మీ కంపోస్ట్, సేంద్రియ కషాయాలు తదితర సహజ ఎరువులు తయారీ విధానాలను కలెక్టర్ పరిశీలించారు.పంటల ఎదుగుదల,దిగుబడి పరిస్థితులు,సాగు ఖర్చులు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు.సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో రైతులు మరింత ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ శాఖ అధి కారులు రైతులకు సాంకేతిక సూచనలు అందిస్తూ సేంద్రియ సాగును విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోలు),రైతు వేదికల ద్వారా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.గ్రామాల్లో ఆదర్శ సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను అభివృద్ధి చేసి ఇతర రైతులకు ప్రేరణ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు ధృవీకరణ (సర్టిఫికేషన్), బ్రాండింగ్, మార్కెటింగ్ సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు,అవగాహన సదస్సులు నిర్వహించి సేంద్రియ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సేంద్రియ వ్యవసాయాన్ని మరింత విస్తరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం అత్యంత అవసరమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్,మండల వ్యవసాయ అధికారిణి లావణ్య,సాంకేతిక వ్యవసాయ అధికారి యాదగిరి,వ్యవసాయ విస్తరణ అధికారిణి సౌజన్య రైతులు పాల్గొన్నారు.

# సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు-2026 అమలుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

**- మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ స్థానిక సంస్థల అధికారులు సమన్వయంతో పనిచేయాలి -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సంగారెడ్డి, జూన్ 11 : జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు--2026ను సమర్థవంతంగా అమలు చేసి పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, జడ్పీ సీఈవో, డివిజనల్ పంచాయతీ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక, డీఆర్డీఓ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఘన వ్యర్థాల నిర్వహణను శాస్త్రీయ పద్ధతిలో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఉత్పత్తి అయ్యే తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి సేకరించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్థాల రవాణా, ప్రాసెసింగ్ ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం, చెత్తను కాల్చివేయడం వంటి చర్యలను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. భారీ స్థాయిలో వ్యర్థాలు ఉత్పత్తి చేసే అపార్ట్మెంట్లు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలు, ఫంక్షన్ హాళ్లను బల్క్ వేస్ట్ జనరేటర్లుగా గుర్తించి, వారు నిబంధనలకు అనుగుణంగా వ్యర్థాల నిర్వహణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాల అమలును కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లపై చెత్త లేకుండా పరిశుభ్రతను కాపాడేందుకు నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో డంపింగ్ యార్డులు, వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ, మౌలిక వసతుల కల్పనపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆయా మున్సిపాలిటీలలో ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ఆస్తి పన్ను వసూళ్లు, గత సంవత్సరం వసూళ్ల వివరాలపై మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు--2026ను విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం పర్యావరణ పరిరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన బట్ట సంచులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్ పాండు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, డీఆర్డీఓ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

**- మల్యాల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




జగిత్యాల, జూన్ 11 : జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మల్యాల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు, నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు. అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉం టాయని సూచించారు. ప్రజలకు భద్రతాభావం కల్పించడంలో విజిబుల్ పోలీసింగ్ కీలక పాత్ర పోషిస్తుందని కావున సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారు లకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుం డా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎస్పి వెంట మల్యాల సి.ఐ రవి, ఎస్.ఐ నరేష్ సిబ్బంది ఉన్నారు.

# అభివృద్ధిలో పథంలో దూసుకుపోతున్న మెదక్

**- 18వ వార్డులో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం - 20, 21వ వార్డుల్లో కొత్త బోర్ల ప్రారంభం - మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, జూన్ 11 : మెదక్ పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు పడింది.ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారమే లక్ష్యంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు వరుస అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఒకవైపు పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చుతూ 18వ వార్డులో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించగా,మరోవైపు 20, 21 వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారంగా కొత్త బోర్లను ప్రారంభించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే రోహిత్ రావు తెలిపారు.గురువారం 18వ వార్డులో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారుల కుటుంబంతో ఆనందాన్ని పంచుకున్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 20, 21వ వార్డుల్లో చాలా కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే,వెంటనే స్పందించి కొత్త బోర్ల తవ్వకాలకు చర్యలు చేపట్టారు.ప్రారంభించిన బోర్ల ద్వారా వందలాది కుటుంబాలకు తాగునీటి సరఫరా మెరుగుపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారమే తన రాజకీయ జీవిత ధ్యేయమని ఎమ్మెల్యే రోహిత్ రావు స్పష్టం చేశారు. ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని,ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపుతున్నామని తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదన్నారు.

మెదక్ పట్టణంలోని అన్ని వార్డుల్లో రోడ్లు,డ్రైనేజీలు,తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం,బోర్ల ప్రారంభ కార్యక్రమాల సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపుతున్న ప్రజాప్రతినిధిగా రోహిత్ రావు పేరు తెచ్చుకుంటున్నారని కొనియాడారు. పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లోనూ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, సంక్షేమం-అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ మెదక్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు.ఈకార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్,కౌన్సిలర్లు రాజమణి, మన్సురు,శశాంక్,తాహేర్, గౌస్ ఖురేషి,మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ నాయకులు భూపతి రాజ్,బొజ్జ పవన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రాధాన్యతనివ్వాలి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, జూన్ 11 : సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని జీడీకే-11ఇంక్లైన్‌కు నూతనంగా నియమితులైన గని మేనేజర్ మాథ్యూస్ జాన్సన్‌ను గురువారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పిట్ కమిటీ కలిసి పూలబొకే అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గనిలో కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేపట్టాలని కోరారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ, భద్రతా ప్రమాణాల అమలుతో ఉత్పత్తి పెంపునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గనికి, ఆర్జీ-1 ఏరియాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆర్జీ-1 జీఎం కమిటీ సభ్యుడు సిద్ధమల్ల రాజు, పిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేష్‌తో పాటు చెప్యాల భాస్కర్, ఎం.చక్రపాణి, తాళ్లపెల్లి శ్రీనివాస్, పొన్నం రంజిత్, గడ్డం బాలకృష్ణ, గోస్కుల శ్రీనివాస్, జంజర్ల కళ్యాణ్, ముడుసు రమేష్, సాయి కృష్ణారెడ్డి, శశాంక్, తిరుపతి, అభిలాష్, నిమ్మతి శివ, సట్ల సాయి, రేండ్ల రవి, పోల్ రమేష్, అడవి మల్లయ్య, కొమురయ్య, దేవేందర్, దిలీప్, శ్రీకాంత్, పెరుగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.








# స్వయం సహాయక సంఘాలతో పంట మార్పిడి సాగు ప్రోత్సాహం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, జూన్ 11 : స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రతి గ్రామంలో 50 ఎకరాల్లో పంట మార్పిడి చేపట్టి కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్లు, పూలు, మునగ, మల్బరీ, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగును ప్రోత్సహించాలని అధికారులు పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు కురవి, డోర్నకల్, బయ్యారం, కేసముద్రం, నెల్లికుదురు, తొర్రూరు మండలాలకు చెందిన రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ, రైతులు వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ డిమాండ్ ఉన్న కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ పామ్, తేనెటీగలు, పుట్టగొడుగుల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. షేడ్‌నెట్, ట్రెల్లిస్, పందిరి సాగు వంటి ఆధునిక పద్ధతులను అనుసరించాలని తెలిపారు.కూరగాయల సాగుకు ప్రభుత్వం పలు రాయితీలు అందిస్తోందని, అంతర పంటల సాగు, శాశ్వత పందిరి నిర్మాణం, నారు మొక్కల పంపిణీ వంటి పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటి పరిసరాలు, పొలం గట్లు, ఆయిల్ పామ్ మరియు పండ్ల తోటల్లో అంతర పంటలుగా కూరగాయలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, ఐకేపీ ప్రతినిధులు, రైతు ఉత్పత్తిదారుల కంపెనీల ప్రతినిధులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేసే అధికారుల సేవలు ఎనలేనివి

**- బదిలీ పై వెళ్తున్న నీటి పారుదల శాఖ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**- జిల్లాలో ఇరిగేషన్ అధికారుల చెరగని ముద్ర - టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, జూన్ 11 : ప్రజా సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా అంకితభావంతో పనిచేసే అధికారుల సేవలు ఎనలేనివని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కొనియాడారు. జిల్లా నీటిపారుదల శాఖలో వివిధ హోదాల్లో పనిచేసే ఉద్యోగులు వివిధ జిల్లాలకు బదిలీ అయ్యారు.గురువారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఆత్మీయ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆఉద్యోగులను పూలమాల,శాలువా మెమొంటోలతో సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రైతుల పంట పొలాలకు సాగునీరు అందించే నీటిపారుదల శాఖలో విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. రైతుల భూ సమస్యలను నీటిపారుదల శాఖ రెవెన్యూ శాఖల ఉమ్మడి పర్యవేక్షణ చేసి సమన్వయంతో పరిష్కరిస్తున్నామన్నారు. టిఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన అధికారులు మెదక్ జిల్లా నీటిపారుదల శాఖలో చెరగని ముద్రవేశారని వారి సేవలను అభినందించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో విశిష్ట సేవలు అందించి బదిలీపై వెళ్తున్న ఇరిగేషన్ ఉద్యోగుల సేవలను కొనియాడారు.అధికారులు రైతులకు అందించిన విశిష్ట సేవలను,వారి పనితీరును ఉన్నతాధికారులు, సహోద్యోగులు ప్రసంగాల ద్వారా గుర్తు చేశారు. బదిలీ పై వెళ్తున్న ఉద్యోగులు వారు పనిచేసిన కాలంలో ఎదురైన అనుభవాలను, సహోద్యోగులతో ఉన్న బంధాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ రఘునాథ్ రావు, ఈఈ లు శ్రీనివాసరావు, మధుసూదన్ రెడ్డి,టీంకుడే, రిటైర్డ్ ఎసి యేసయ్య,డి ఈ లు శివ నాగరాజు,శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్,వత్సల, రమాదేవి,కరుణ, హిమబిందు,ధర్మ కుమార్, ఏఈఈ లు మమత,ప్రదీప్ రెడ్డి, అనురాధ,విజయ్,విక్రమ్, టీఎన్జీవో జిల్లాసహాధ్యక్షులు ఇక్బాల్ పాషా,ఉపాధ్యక్షులు రఘునాథరావు,లీల, సంయుక్త కార్యదర్శులు కిరణ్ కుమార్,రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీ హర్ష,ప్రేమ్ చందర్,వెంకటేష్, సతీష్,శ్రీహరి గౌడ్,కుశాల్, నికిత,యామిని,శ్రీనిధి, సంతోష్,గంగ కృష్ణ,తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి ని పొగాకు రహిత జిల్లా గా మార్చాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, జూన్ 11 : యాదాద్రి భువనగిరి జిల్లాలో పొగాకు నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. రాయగిరి ఐడీఓసీ కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ (డీఎల్‌సీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అన్ని శాఖల సమన్వయంతో అవగాహన, అమలు, తనిఖీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకటించిన 2026 థీమ్ 'అన్‌మాస్కింగ్ ది అప్పీల్--కౌంటరింగ్ నికోటిన్ అండ్ టొబాకో అడిక్షన్'కు అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సీఓటీపీఏ--2003 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, ప్రజా ప్రదేశాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఉల్లంఘనలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న దుకాణాలను గుర్తించి తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని పాఠశాలలు,




కళాశాలలను పొగాకు రహిత విద్యాసంస్థలుగా తీర్చిదిద్దేందుకు నిషేధ బోర్డులు ఏర్పాటు చేయడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, మార్గదర్శకాలను అమలు చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లాను పూర్తిస్థాయిలో పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ర్యాలీలు, వాక్‌థాన్‌లు, ఐఈసీ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. టెలి-మానస్ హెల్ప్‌లైన్ 14416, జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం సేవలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సమావేశంలో లక్ష్మీనారాయణ, ఎం. మనోహర్, మధుసూదన్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.



# సాదా బైనామా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

లక్షెటిపేట, జూన్ 11 : సాదా బైనామా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట మండలాలలోని తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ సాదా బైనమా దరఖాస్తుల పరిష్కరణలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ తదితర సేవల ద్వారా నిబంధనల ప్రకారం భూ సంబంధిత సేవలను వేగవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్న దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, సూపర్వైజర్లు, ఎ ఈ ఆర్ ఓ లు పనుల పురోగతిని పరిశీలించాలని తెలిపారు.

# అక్రమ షెడ్లు తొలగించాలని కమిషనర్ కు బిజెపి నాయకుల వినతి పత్రం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, జూన్ 11 : జగిత్యాల పట్టణంలో అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించాలని భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు, అలాగే పాత బస్టాండ్ నుండి గొల్లపల్లి రోడ్డు వరకు, ప్రధాన రహదారులకు ఇరువైపులా విచ్చలవిడిగా అక్రమ షెడ్లు వెలిశాయని, వ్యాపారస్తులు తమకు కేటాయించిన స్థలాల కంటే చాలా ముందుకు వచ్చి (ఎంక్రోచ్‌మెంట్) వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, దీనివల్ల నిత్యం రాకపోకలు సాగించే పట్టణ ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ ఆక్రమణల కారణంగా నిత్యం ట్రాఫిక్ నిలిచిపోవడమే కాకుండా, పెద్ద ఎత్తున రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం కూడా పొంచి ఉందని తెలిపారు. రెండు రోజుల క్రితం మున్సిపల్ సిబ్బంది యావర్ రోడ్‌లో కేవలం కొన్ని దుకాణాలను మాత్రమే కూల్చివేసి, మిగతా ఆక్రమణలను అలాగే వదిలేయడం పట్టణ ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. మున్సిపల్ యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సింది పోయి, ఒకే వర్గానికి కొమ్ముకాస్తున్నట్లుగా, కేవలం ఒక వర్గానికి చెందిన షెడ్లను మాత్రమే తొలగించి మిగతా వాటిని వదిలివేయడం అత్యంత విచారకరం అని అన్నారు. ఈ ఆక్రమణలపై తక్షణమే సమగ్రమైన పరిశీలన జరిపి, ఎలాంటి పక్షపాతం లేకుండా, రాజకీయ, వ్యక్తిగత ఒత్తిళ్లకు లొంగకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న అన్ని అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఒకవేళ మున్సిపల్ యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరిస్తే, పట్టణ ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు. బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్. బిజెపి మున్సిపల్ కౌన్సిలర్లు నిమ్మల నాగరాజు. సిరిపురం శ్రీలత శ్రీనివాస్. గట్టుపల్లి మానస జ్ఞానేశ్వర్. బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఇట్యాల రాము. గ్యాదాసు రాజేందర్. పవన్ సింగ్. కొప్పు భాస్కర్. బిజెపి కార్యదర్శి మేడిపల్లి పుష్ప రెడ్డి. కాశెట్టి తిరుపతి. తదితరులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



## ఐస్ బ్లూ డ్రెస్ లో మృణాల్ కొత్త లుక్.. ఫ్యాషన్ సెన్స్ కి కేరాఫ్ అడ్రస్!



హను రాఘవపూడి దర్శకత్వంలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నేరుగా తెలుగులో చేసిన చిత్రం సీత రామం. ఈ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాగూర్. సీతా మహాలక్ష్మి పాత్రలో చీరకట్టులో సాంప్రదాయంగా కనిపించి తన అద్భుతమైన నటనతో అందరిని మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా సీత పాత్రలో మృణాల్ ఒదిగిపోయింది. ఈమె నటనకు అభిమానులు మంత్రముగ్ధులు కాగా విమర్శకులు ప్రశంసలు కురిపించారు. ముఖ్యంగా ఈ సినిమా అప్పట్లో కలెక్షన్ వర్షం కురిపించి.. దుల్కర్ కు హీరోగా తెలుగులో ఒక స్థానాన్ని కల్పించింది. హీరోయిన్గా తెలుగు ప్రేక్షకుల హృదయాలను సొంతం చేసుకున్న మృణాల్.. ఈ సినిమా తర్వాత శౌర్యువ్ (తొలి పరిచయం) దర్శకత్వంలో నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలో జ్యోత్స్న పాత్రతో మరోసారి అభిమానుల హృదయాలను దోచుకుంది. ఈ సినిమా తర్వాత ఈమె చేసిన ది ఫ్యామిలీ స్టార్ సినిమా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. ఇక ఈ సినిమా డిజాస్టర్ కావడంతో కొంతకాలం టాలీవుడ్ కి దూరమైన ఈమెకు తెలుగులో అవకాశాలు లభించడం కష్టమే అనే కామెంట్లు వినిపిస్తున్న సమయంలో సడన్గా అడివి శేష్ డెకాయిట్ మూవీ నుండి శృతిహాసన్ తప్పుకోవడంతో ఆ స్థానం ఈమెకు లభించింది.అలా వచ్చిన అవకాశాన్ని ఒడిసి పట్టుకున్న ఈమె.. ఈ సినిమాలో సరస్వతి, జూలియట్ పాత్రలతో మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా ఈ సినిమాలో జూలియట్ పాత్రకు మంచి మార్కులే పడ్డాయి. ఇక ఇటు బాలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. అందులో భాగంగానే వరుణ్ ధావన్, పూజా హెగ్డే లతో కలిసి హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాలో నటించింది. జూన్ 5వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అటు ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరవుతూ సందడి చేస్తున్న మృణాల్ లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. అందులో భాగంగానే తాజాగా ఐస్ బ్లూ కలర్ వెస్ట్రన్ వేర్ ధరించి ఆకట్టుకుంది. డిజైనర్ లేబుల్ నేహా న్హాటా అఫీషియల్ వారి ఐస్ బ్లూ కేఫ్ సెట్ ధరించింది. ఇక ఈ డ్రెస్ విషయానికి వస్తే చేతితో ఎంబ్రాయిడరీ చేసిన స్లీవ్ లెస్ లేత నీలిరంగు జాకెట్ ధరించింది. ఇక దీనిపై క్లిష్టమైన పూలతో సాంప్రదాయంగా చేతితో డిజైన్ చేశారు. ఇక దీనికి కాంబినేషన్లో వదులుగా ఉండే హై వేస్టేడ్ ఆర్గాన్జ ట్రేప్ ఫాంట్ ధరించింది. ఇక దీనికి పైన స్లీవ్ లెస్ ఫుల్ లెంత్ కలిగిన కోట్ ధరించి తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసుకుంది. మొత్తానికి అయితే మృణాల్ లేటెస్ట్ ట్రెండీ అవుట్ ఫిట్ ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకుంటుంది.

## హ్యాపీ వెడ్డింగ్ యానివర్సరీ.. ప్రేమ, పెళ్లి బంధానికి 33 ఏళ్లు!



టాలీవుడ్‌లోని ఎవర్ గ్రీన్ అండ్ మోస్ట్ బ్యూటిఫుల్ కపుల్స్ అనగానే మనకు టక్కున గుర్తొచ్చే పేరు అక్కినేని నాగార్జున, అమల. 1992 జూన్ 11న వివాహ బంధంతో ఒకటైన ఈ జంట.. నేటితో విజయవంతంగా 34వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ ప్రత్యేకమైన రోజున అన్నపూర్ణ స్టూడియోస్‌తో పాటు సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఈ 'కింగ్ అండ్ క్వీన్'కు హార్టికల్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా వీరి క్యూట్ లవ్ స్టోరీ నెట్టింట వైరల్ అవుతోంది. ఆ విశేషాలు చూద్దాం.

రీళ్లపై మొదలైన రియల్ ప్రేమ కథ: నాగార్జున, అమల కాంబినేషన్‌కు అప్పట్లో వెండితెరపై విపరీతమైన క్రేజ్ ఉండేది. "స్వాతి ముత్యపు జల్లులలో" అంటూ 'ప్రేమ యుద్ధం' చేశారు, "హలో గురూ ప్రేమకోసమేరో ఈ జీవితం" అంటూ డ్యుయెట్లు పాడుకున్నారు. ఇక అలా సినిమాల్లో కలిసి నటిస్తున్న సమయంలోనే వీరిద్దరి మధ్య మంచి కెమిస్ట్రీ కుదిరింది. అయితే అందరికంటే ముందుగా నాగార్జునగారే అమలగారి ప్రేమలో పడ్డారట. అమల కన్నీళ్లతో కింగ్ హృదయం గెలిచింది:

ఒకరోజు సినిమా సెట్‌లో జరిగిన చిన్న సంఘటన వీరిద్దరిని దగ్గర చేసింది. ఆ రోజు అమలగారు షూటింగ్ రాలేదట, బాధపడుతూ క్యారవాన్‌లో వున్నారట, అది చూసిన నాగార్జున లోపలికి వెళ్లి కారణం అడగ్గా.. ఆ సీన్‌లో తను వేసుకున్న బట్టలు కంఫర్ట్‌గా లేవని చెప్పారట. ఇక వెంటనే నాగ్ స్పందిస్తూ.. "నువ్వు బాధపడకు, నేనే స్వయంగా డైరెక్టర్‌తో మాట్లాడి డ్రెస్ మారుస్తాను" అని అండగా నిలిచారు. నాగార్జునగారి ఆ మంచితనమే అమలగారి మనసును గెలుచుకుంది.

అమెరికా ట్రిప్‌లో అకస్మాత్తుగా ప్రపోజల్: ఇక ఫ్రెండ్స్ నుండి లవర్స్‌గా మారిన వీరు.. ఒకరోజు కలిసి అమెరికా ట్రిప్‌కు వెళ్లారు. అక్కడే నాగార్జునగారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా అమలగారికి పెళ్లి ప్రపోజల్ పెట్టారు. దీని గురించి అమలగారు ఒక ఇంటర్వ్యూలో చెప్తూ.. "ఆయన చాలా అకస్మాత్తుగా ప్రపోజ్ చేశారు. నేను ఎగ్జైట్‌మెంట్‌లోనే.. మనం హైదరాబాద్ షిఫ్ట్ అయిపోతామా? నేను పెళ్లి తర్వాత కూడా వర్క్ చేయవచ్చా? అని అడిగాను. దానికి ఆయన నువ్వు నీకు నచ్చింది చేయొచ్చు అని చెప్పారు" అంటూ ఆ మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు.

చెన్నైలో సింపుల్‌గా పెళ్లి.. అఖిల్ ఎంట్రీ: అమెరికాలో అంత గ్రాండ్‌గా ప్రపోజ్ చేసిన నాగార్జున, పెళ్లి మాత్రం చాలా సింపుల్‌గా ప్లాన్ చేశారు. 1992 జూన్ 11న చెన్నైలో అత్యంత ఆప్తుల మధ్య వీరి వివాహం చాలా సాదాసీదాగా జరిగింది. ఇక ఇద్దరూ కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే పెళ్లి చేసుకోవడంతో అప్పట్లో ఇదొక హాట్ టాపిక్. ఇక పెళ్లయిన రెండేళ్ల తర్వాత వీరికి అఖిల్ అక్కినేని జన్మించారు. నేటికీ ఒకరినొకరు గౌరవించుకుంటూ ఆదర్శ దంపతులుగా సాగిపోతున్నారు. స్క్రీన్‌పై డ్యుయెట్స్ పాడుకున్న ఈ ప్రేమపక్షులు.. నిజ జీవితంలో పెళ్లి చేసుకోవాలనే 'నిర్ణయం' తీసుకుని నేటికి 34 ఏళ్లు పూర్తయ్యాయి. కాలం మారినా వీరిద్దరి మధ్య ప్రేమ, అనుబంధం మాత్రం మారలేదు. అందుకే అభిమానులంతా ఈ జంటను చూసి మురిసిపోతూ పండుగ చేసుకుంటున్నారు. ఎందరికో ఇన్స్పిరేషన్‌గా నిలుస్తున్న నాగార్జున, అమలగారు ఇలాగే ఎప్పటికీ సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

## ట్రెండీ అవుట్‌ఫిట్‌లో జియా.. గ్లామర్ ఓవర్ లోడెడ్!



తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ జియా శంకర్. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన గ్లామరస్ ఫోటోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. షుగర్ అండ్ స్పైస్ అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్, షేర్ చేసిన ట్రెండీ లుక్ ఇప్పుడు కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తూ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆ విశేషాలు చూద్దాం..

అదిరిపోయిన జియా శంకర్ లేటెస్ట్ లుక్: జియా శంకర్ తన తాజా ఫోటోషూట్ కోసం ఎంచుకున్న కలర్ ఫుల్ కాంబినేషన్ అదిరిపోయింది. ఆమె త్రీ-పీస్ కో-ఆర్డ్ సెట్ ధరించి ఎంతో స్టైలిష్‌గా, హాట్‌గా కనిపిస్తోంది. ఇక లైట్ ఎల్లో కలర్ క్రాప్ టాప్, దానికి కాంబినేషన్‌గా ఆలివ్ గ్రీన్ కలర్ హై-వైస్టెడ్ మినీ వ్రాప్ స్కర్ట్ వేసుకుంది. దీనిపై సాఫ్ట్ పింక్ కలర్ లాంగ్ స్లీవ్ కార్డిగాన్ ధరించి, తన గ్లామర్‌తో అందరినీ కట్టిపడేస్తోంది. ఇక ఈ వెస్ట్రన్ లుక్‌లో జియా చార్మింగ్ అండ్ కాన్ఫిడెంట్ లుక్స్ నెటిజన్లకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే.. జియా శంకర్ తన నటన ప్రయాణాన్ని మన టాలీవుడ్ నుంచే మొదలుపెట్టింది. 2013లో వచ్చిన 'ఎంత అందంగా ఉన్నావే' అనే తెలుగు సినిమాతో ఆమె వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత 2018లో వచ్చిన 'హైదరాబాద్ లవ్ స్టోరీ' అనే రొమాంటిక్ కామెడీ సినిమాలోనూ నటించి మెప్పించింది. ఇక ఆ తర్వాత హిందీ టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టి 'మేరి హానికారక్ బీవి', 'కాటేలాల్ అండ్ సన్స్' వంటి సీరియల్స్‌తో దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకుంది.

బిగ్ బాస్ మరియు మరాఠీ బ్లాక్‌బస్టర్: ఇక కేవలం నటిగానే కాకుండా రియాలిటీ షోస్ ద్వారా కూడా జియా బాగా పాపులర్ అయింది. హిందీ 'బిగ్ బాస్ ఓటీటీ' లో కంటెస్టెంట్‌గా పాల్గొని తన బోల్డ్ అండ్ క్యూట్ ఆటతీరుతో మిలియన్ల కొద్దీ అభిమానులను సంపాదించుకుంది. ఇక 2022లో రితేష్ దేశ్‌ముఖ్, జెనీలియా జంటగా నటించిన మరాఠీ బ్లాక్‌బస్టర్ మూవీ 'వేద్' సినిమాతో మరాఠీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాలో ఆమె చేసిన నటనకు విమర్శకుల నుండి సైతం ప్రశంసలు దక్కాయి.

## లేస్ డ్రస్‌లో దివి మ్యాజిక్... ఫోటోలు వైరల్!



తెలుగు టాప్ రియాలిటీ షో 'బిగ్ బాస్' ద్వారా ప్రేక్షకుల మనసు దోచుకున్న అందాల భామ దివి వాద్య. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా షేర్ చేసిన గ్లామరస్ ఫోటోలు ఇప్పుడు నెట్టింట మంటలు పుట్టిస్తున్నాయి. డస్టీ పింక్ కలర్ లేస్ డ్రెస్‌లో దివి ఇచ్చిన హాట్ అండ్ క్యూట్ పోజులు అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. "కేవలం నీ గురించే ఆలోచిస్తున్నా!" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. దివి వాద్య తాజా ఫోటోషూట్‌లో సరికొత్త లుక్‌తో మెరిసిపోయింది. దట్టమైన పచ్చని చెట్ల మధ్య, ప్రకృతి ఒడిలో ఆమె దిగిన క్లోజప్ పోర్ట్రెయిట్ ఫోటోలు అద్భుతంగా ఉన్నాయి. ముఖ్యంగా ఆమె సాఫ్ట్ అండ్ ఇంటెన్స్ కంటిచూపు, ఆ గ్లామరస్ ఎక్స్‌ప్రెషన్స్ చూసేవారిని మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఇక ఈ ఫోటోల్లో దివి కాన్ఫిడెన్స్, నేచురల్ బ్యూటీ స్పష్టంగా కనిపిస్తూ నెటిజన్లను ఆకర్షిస్తున్నాయి. ఈ స్పెషల్ షూట్ కోసం దివి డిజైనర్ డ్రెస్‌ను ఎంచుకుంది. 'ఇక డస్టీ పింక్ కలర్ లేస్ హాల్టర్-నెక్ టాప్‌లో ఆమె ఎంతో అందం గా కనిపిస్తోంది. ప్రముఖ ఫొటోగ్రాఫర్ హైందవి తన కెమెరా నైపుణ్యంతో దివి అందాన్ని మరింత అందంగా స్క్రీన్‌పై ఆవిష్కరించారు.

# ఆరోగ్యం

## మీరు ఎంతకాలం బతుకుతారో ఇలా తెలుసుకోవచ్చు



మన వేళ్ల గోళ్లలోనే మొత్తం మన జీవిత రహస్యం దాగి ఉందని మీకు తెలుసా? మీ వేలి గోళ్లు ఎంత వేగంగా పెరుగుతాయో దాని ఆధారంగా మీ జీవితకాలం అంచనా వేయవచ్చని హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో జన్యుశాస్త్రంలో నిపుణుడు డాక్టర్ డేవిడ్ సింక్లైర్ తెలిపారు. మన శరీరం కొత్త, ఆరోగ్యకరమైన కణాలను ఉత్పత్తి చేసే రేటుకు గోళ్ల ఆరోగ్యం కీలక సూచిక అని తెలిపారు. ఇది ఎంత త్వరగా జరిగితే, వయస్సు సంబంధిత క్షీణత నుండి మనం రక్షించబడే అవకాశం అంత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఓ పాడ్ కాస్ట్ లో డేవిడ్ మాట్లాడుతూ..మీ గోళ్ల పెరుగుదల రేటు మీరు వృద్ధాప్యం అవుతున్నారా లేదా అనేదానికి సంకేతమని తెలిపారు. 1979లో జరిగిన ఒక అధ్యయనాన్ని డేవిడ్ ప్రస్తావించారు. ఆ అధ్యయనంలో భాగంగా సైంటిస్టులు వందలాది మంది గోళ్లకు చిన్న కొలత టేపులను అతికించి కొన్ని సంవత్సరాల పాటు వాటి పెరుగుదలను ట్రాక్ చేశారు. 30 సంవత్సరాల ఏజ్ నుండి వారపు వేలుగోళ్ల పెరుగుదల రేటు సంవత్సరానికి 0.5 శాతం తగ్గిందని సైంటిస్టులు కనుగొన్నారు. గోళ్లు దీని కంటే వేగంగా పెరుగుతుంటే, మీ వయస్సులో ఉన్న ఇతర వ్యక్తుల కంటే మీరు వాటిని తరచుగా కత్తిరించాల్సి వస్తే మీరు సగటు కంటే నెమ్మదిగా వృద్ధాప్యం చెందుతున్నారనడానికి ఇది సంకేతం కావచ్చు అని అధ్యయన పరిశోధకులు సూచించారు. తన గోర్లు వాటి పెరుగుదలలో మందగమనం చెందుతున్నాయా లేదా అనే దానిపై తాను శ్రద్ధ వహిస్తానని, తన గోళ్లను కత్తిరించుకోవాల్సిన ప్రతిసారీ తాను ఎంత తరచుగా తన గోళ్లను కత్తిరించుకున్నానని అని ఆలోచిస్తూ ఉంటానని డేవిడ్ తెలిపారు. మన వయసు పెరిగే కొద్దీ రక్త ప్రసరణ మందగించడం వల్ల వయస్సు గోళ్ల పెరుగుదలను ప్రభావితం చేస్తుందని,అంటే గోళ్లకు పెరుగుదలకు ఆజ్యం పోసే పోషకాలు తక్కువగా లభిస్తాయని తెలిపారు. దీనికి అనేక ఇతర కారణాలు కూడా ఉంటాయన్నారు. తీసుకునే ఆహారం, గోళ్ల లోపాలు ఉన్నవారిలో గోళ్ల పెరుగుదల నెమ్మదిగా ఉండటం వంటివి ఉంటాయి. వేలి గోళ్లు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కీలకమైన సంకేతంగా కూడా ఉండవచ్చన్నారు. వృద్ధులలో గోళ్లపై గట్లు ఏర్పడటం సర్వసాధారణం, ఎందుకంటే అవి వృద్ధాప్యానికి సాధారణ సంకేతం, కొత్త కణాల ఉత్పత్తి మందగించడం వల్ల ఇవి సంభవిస్తాయి. అయితే యువతలో అవి అనేక ఆరోగ్య సమస్యలకు సంకేతంగా కూడా ఉండవచ్చు. గవదబిళ్ళలు, మధుమేహం, హైపర్‌పారాథైరాయిడిజం వంటి ఆరోగ్య సమస్యలకు ఇది సంకేతం అవొచ్చని నిపుణులు కూడా చెబుతున్నారు.

## ఇడ్లీ,దోశ, పూరీ వద్దు..ఓ కప్పు పొద్దున్నే ఇది తింటే ఏ రోగాలు రావు,ఎలా చేయాలంటే



ఈ రోజుల్లో ఏది ఉన్నా లేకున్నా ఆరోగ్యం ఉంటే చాలు రా బాబు అనుకుంటున్నారు అంతా. అందుకే చాలామంది ఏది పడితే అది తినకుండా ఆరోగ్యకరమైన ఫుడ్ నే తింటున్నారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఆరోగ్యంగా ఉండటానికి అవి తినండి, ఇవి తినండి అని ప్రజలకు సూచిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఫుడ్ అంటే అందరికీ గుర్తుకొచ్చేది మిల్లెట్స్. ఎండాకాలం ఆల్రెడీ స్టార్ట్ అయ్యింది. వేసవిలో చలువచేసి నీరసం రాకుండా రోజంతా యాక్టివ్ గా ఆరోగ్యంగాఉండడానికి ఉదయాన్నే ఒకకప్పు రాగులతో చేసిన రైస్ తినాల్సిందే. అయితే దీనిని ఇంట్లో తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

రాగులతో బ్రేక్ ఫాస్ట్ చేయడానికి కావాల్సిన పదార్థాలు రాగులు పెసరపప్పు నీళ్లు ఉప్పు పచ్చిమిర్చి జీలకర్ర ఇంగువ జీడిపప్పు మిరియాలు జీడిపప్పు

తయారీ విధానం -ముందుగా 1 టీగ్లాసు రాగులను శుభ్రంగా కడిగా రాత్రంతా నానబెట్టుకోవాలి. -తర్వాత 1 కప్పు పెసరప్పుని కలుపుతూ ఆయిల్ లేకుండా మంచి వాసన వచ్చేదాకా వేయించి పక్కనపెట్టాలి. చల్లారిన తర్వాత వీటిని నీళ్లు పోసి 1 గంటపాటు నానబెట్టాలి. -తర్వాత స్టవ్ మీద గిన్నె పెట్టి 8 గ్లాసుల నీళ్లు పోసి నీళ్లు కొంచెం వేడయ్యాక అందులో నానబెట్టిన రాగులను వేయాలి. -రాగులు సగం ఉడికిన తర్వాత అందులో వేయించి నానబెట్టిన పెసరపప్పు వేసి కలిపి నెమ్మదిగా ఉడకనివ్వాలి. -ఉడికి దగ్గరపడిన తర్వాత అందులో రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి. -రాగులు, పెసరపప్పు ఉడికిన తర్వాత స్టవ్ మీద నుంచి దించి పక్కపెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ లో 1 స్పూన్ నెయ్యి వేడి చేసి అందులో గుప్పెడు జీడిపప్పు, పావు టీస్పూన్ జీలకర్ర, 1 స్పూన్ కచ్చాపచ్చాగా దంచిన మిరియాలు, రెండు పచ్చిమిర్చి చీలికలు, సన్నగా కట్ చేసిన 1 స్పూన్ అల్లం ముక్కలు,పావు స్పూన్ ఇంగువ, కరివేపాకు వేసి వేయించుకోవాలి. -తర్వాత ఈ తిరగమాతను రాగులు, పెసరపప్పుతో చేసిన మిశ్రమంలో వేసి కలిపితే తినడానికి రెడీ.




## చిలకలూరిపేట స్పెషల్ స్వీట్ రెసిపి.. వేళ్లు కూడా జుర్రుకొని తింటారు,ఎలా చేయాలంటే



పాలతాళికలు ఎప్పుడైనా తిన్నారా? తెలుగు రాష్ట్రాలలోని చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా పండుగల సమయంలో వీటిని ఎక్కువగా ఇళ్లల్లో చేస్తుంటారు. వినాయకచవితి సందర్భంగా ప్రత్యేకంగా దీనిని ఇంట్లో చేస్తారు. చిలకలూరిపేట, కోనసీమ ఏరియాల్లో అయితే దాదాపు ప్రతి ఇంట్లో దీనిని చేస్తుంటారు. వీటి టేస్ట్ ఒక్కసారి తింటే జన్మలో మర్చిపోరు. దీనిని తయారుచేయడం కూడా చాలా ఈజీ. చాలా రుచికరంగా ఉండే పాలతాళికలను ఇంట్లోనే ఈజీగా తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

పాలతాళికలు తయారీకి కావాల్సిన పదార్థాలు బియ్యంపిండి యాలకలు పాలు బెల్లం సగ్గుబియ్యం నీళ్లు.

పాతతాళికలు తయారీ విధానం -పావు గ్లాస్ సగ్గు బియ్యం 1 గంటపాటు నానబెట్టుకోవాలి.

-తర్వాత ఓ బౌల్ లో రెండు గ్లాసుల బెల్లం వేసి అందులో 1 గ్లాసు నీళ్లు, నాలుగు యాలకలు వేసి కలుపి ఈ బౌల్ ని స్టవ్ మీద పెట్టి బాగా మరిగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసేయాలి. ఈ పాకం పూర్తిగా చల్లారనివ్వాలి. -తర్వాత స్టవ్ మీద ఓ పాన్ పెట్టి అందులో ఒకటిన్నర గ్లాసు నీళ్లు పోసి అందులో రెండు స్పూన్ల బెల్లం, 1 స్పూన్ నెయ్యి వేసి నీళ్లు బాగా మరిగిన తర్వాత మంట తగ్గించి ఇందులో 1 గ్లాసు బియ్యం పిండి వేసి ఉండలు లేకుండా దగ్గరపడేవరకు కలిపి స్టవ్ ఆఫ్ చేసి చల్లారనివ్వాలి. -చల్లారిన తర్వాత దానిని చపాతి పిండి కలిపినట్లు కలుపుకోవాలి. -తర్వాత చేతికి ఆయిల్ తీసుకొని కొంచెం కొంచెంగా పిండి తీసుకొని తాళికలుగా(పొడవుగా తీగలా) చేసుకోండి. -తర్వాత స్టవ్ మీద పాన్ లో మూడు గ్లాసుల పాలు పోసి బాగా కాగిన తర్వాత అందులో నానబెట్టిన సగ్గుబియ్యం వేసి ఉడికించుకోవాలి. సగ్గుబియ్యం పైకి తేలితే ఉడికినట్లే. -తర్వాత అందులో తాళికలు వేసేయాలి. అసలు కలపకూడదని గుర్తుంచుకోండి. మంటలను సిమ్ లో పెట్టి 7-8 నిమిషాలు ఉడికించుకోవాలి. -ఈలోగా ఓ బౌల్ లో 1 స్పూన్ల బియ్యం పిండి, కొంచెం పాలు పోసి ఉండలు లేకుండా కలిపి ఈ మెత్తాన్ని స్టవ్ మీద ఉన్న తాళికలలో కొంచెం కొంచెంగా వేసుకోండి. 2 నిమిషాలు ఉడికించి తర్వాత స్టవ్ ఆఫ్ చేయండి. -2 నిమిషాల తర్వాత అందులో ముందుగా రెడీ చేసిన బెల్లం పాకం వేసి కలపండి. తర్వాత ఇందులో వేయించిన జీడిపప్పు, కిస్మిస్ వేసి కలపండి. అంతే పాలతాళికలు రెడీ.



## శివుడికి అత్యంత ఇష్టమైన రెసిపి

శివుడు ఆగ్న లేనిదే చీమ కూడ కదలదు అంటారు. సకల చరాచర జగత్తుకు లయకారకుడు ఆ పరమేశ్వరుడు లింగోద్భవం చెందిన పవిత్ర దినమే మహాశివరాత్రి. యావత్ సృష్టిని నడిపించే ఆ శంభుడే మాఘ మాసం బహుళ చతుర్ధశి రోజు అనంత భక్త కోటి కోసం శివలింగంగా ఆవిర్భవించిన దినం కావడంతో మహాశివరాత్రిగా పరిగణిస్తారు. ఈ ఏడాది మహాశివరాత్రిని ఫిబ్రవరి 26న జరుపుకుంటారు. మహాశివరాత్రి సందర్భంగా శివుడికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ రోజు శివుడు, పార్వతిదేవికి దేవాలయాలు,ఇళ్లలో నైవేద్యాలు సమర్పిస్తారు, దీనిలో తాండైని ప్రత్యేక ప్రసాదంగా సమర్పిస్తారు. మీరు కూడా ఈ మహాశివరాత్రికి మీ ఇంట్లో శివుడికి అత్యంత ఇష్టమైన తండైని తయారు చేయాలనుకుంటే ఎలా చేయాలో ఇక్కడ చూడండి.

తాండై తయారీకి కావాల్సిన పదార్థాలు -అరకప్పు బాదంపప్పు -2 టేబుల్ స్పూన్లు గసగసాలు -2 టేబుల్ స్పూన్లు పుచ్చకాయ గింజలు -2 టేబుల్ స్పూన్లు సోంపు గింజలు -8-10 నల్ల మిరియాలు -6-8 ఏలకులు -10-12 కుంకుమపువ్వు రేకులు -2 టేబుల్ స్పూన్లు రోజ్ వాటర్ లేదా ఎండిన గులాబీ రేకులు -అర కప్పు చక్కెర -1 లీటరు పాలు -అరకప్పు కప్పు చల్లటి నీరు -8-10 జీడిపప్పు,పిస్తాపప్పులు తాండై

తయారీవిధానం -ముందుగా బాదం, గసగసాలు, బాదం, సోంపు, నల్ల మిరియాలు, ఏలకులను నీటిలో 4-5 గంటలు నానబెట్టండి. -తర్వాత వీటిని మిక్సీలో వేసి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేయాలి. -ఈ పేస్ట్‌ను ఒక పెద్ద పాత్రలో పోసి ఇందులో చల్లటి నీరు పోసి బాగా ఫిల్టర్ చేయండి. -ఇప్పుడు అందులో పాలు, చక్కెర, రోజ్ వాటర్ కలపండి. పైన కుంకుమపువ్వు వేసి తాండై 1-2 గంటలు ఫ్రిజ్‌లో చల్లబరచండి. -గ్లాసులో తాండై పోసి..తరిగిన జీడిపప్పు, పిస్తాపప్పులతో అలంకరించి సర్వ్ చేయాలి. -ఈ మహాశివరాత్రిక మహాదేవునికి ఇష్టమైన ప్రసాదం తాండైని తయారు చేసి దానిని ఈశ్వరుడికి సమర్పించి,తర్వాత ప్రసాదంగా మీరు స్వీకరించండి.



# ప్రకృతి పంటలే మన ఆరోగ్యానికి రక్ష

**- రసాయన పంటలతో రకరకాల రోగాలు**

**- రైతు సమ్మేళనంలో కేంద్రమంత్రి బండి సంజయ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, జూన్ 11 : దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రసాయన ఎరువులతో పండించిన ఆహారం ప్రాణాలకు చేటుగా మారిందన్నారు. ప్రకృతి పంటలను పపండించి తింటేనే మన ఆరోగ్యానికి రక్ష అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన రైతు సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో పాలు తాగి 3 రోజులు ఆసుపత్రి పాలయ్యా. 20 ఏళ్లలో ఎప్పుడూ నాకు జ్వరం రాలేదు. బీపీ, షుగర్ లేదు. నరేంద్ర మోదీయే నాకు స్ఫూర్తి. ప్రస్తుతం.. భూమి అంతా కెమికల్స్‌తో నిండిపోయింది. రోగానికి కారకులం మనమే.. నివారించగలిగేది మనమే. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం బ్జడెట్‌లో రూ.2,400 కోట్లు కేటాయించింది. ప్రకృతి వ్యవసాయం చేస్తే రెండు.. మూడేళ్లు లాభాలు రాకపోయినా, ఆ తర్వాత రైతులు కోటీశ్వరులవుతారు. ఆర్గానిక్ ఉత్పత్తులను కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. రైతులు గమనించి ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ముందుగా సేంద్రీయ సాగు చేసే వాళ్లు కోటీశ్వరులు కావొచ్చు. బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు యూరియాకు ఖర్చు చేస్తున్నాం. రూ.1.20 లక్షల కోట్ల సొమ్ము విదేశాలకు పంపి యూరియా దిగుమతి చేసుకోవడం బాధాకరం. రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.. ప్రకృతి వ్యవసాయంతో వచ్చిన పంటకు మద్దతు ధర ఇచ్చేలా చూస్తాం. మన దేశ సొమ్మును విదేశాలకు పంపి ఆయిల్, బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులను కొంటున్నాం. అందుకే మేక్ ఇన్ ఇండియాతో స్వదేశీ ఉత్పత్తులను మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కేంద్రమంత్రి తెలిపారు.

# సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

మొదటిపేజీ తరువాయి

గోట్లను తొలగించడం ఎన్నిక లసంఘం విధి అన్నారు. గతంలో ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం మాత్‌పల్లి లో నిర్వహిస్తున్న భాజపా జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో రామచందర్ రావు పాల్గొని మాట్లాడారు. కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పక్రియ కొనసాగుతోందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోనే ఓటు వినియోగించేందుకు వీలు కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుండటంతో ప్రజలు భాజపాను విశ్వసిస్తు న్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను మోసం చేశాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే ఎస్ఐఆర్ పక్రియను నిర్వహిస్తున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల్లో ఉన్న అపోహలు తొలగిం చాలని సూచించారు. ఎస్ఐఆర్ అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

మొదటిపేజీ తరువాయి

మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, ఎన్‌హెచ్ఏఐకి 626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ అవార్డు పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఆర్‌లో దక్షిణ భాగం నిర్మాణం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-అమరావతి-బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. 120 మీటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే అవసరమైన భూసేకరణ పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ది చేకూరుతుందని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫ్ఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థలున్నాయని, ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం-2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుందని ప్రస్తావించారు.

# అద్దె భవనాలకు ఇక స్వస్తి

మొదటిపేజీ తరువాయి

యంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డిఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిథిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిథిలావస్థలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అ÷-దదె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండు డిఐజి, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నాలుగు వేల చదరపు అడుగుల నుంచి పది వేల చదరపు అడుగులు ఉండేలా ఒకే నమూనాలో నిర్మించాబోతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని త్వరలోనే క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించబోతున్నామని వెల్లడించారు.

# రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు మంగళం

మొదటిపేజీ తరువాయి

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయశాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. మట్టి తల్లిని అలుసుగా చూస్తూ వ్యవసాయాన్ని కర్మకు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలు రైతులకు కూడా ఇవ్వాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా కవిత సూచించారు. రైతును రాజు చేసేందుకు తెలంగాణ రక్షణ సేన ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని వివరించారు. అన్నదాతల కష్టాలను, వారి గొంతుకను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే నల్లగొండను వేదికగా ఎంచుకున్నట్లు టీఆర్ఎస్ చీఫ్ కవిత స్పష్టం చేశారు. ఉచిత విద్య, వైద్యం, యువతకు ఉపాధి, సామాజిక న్యాయంతో పాటు.. రైతుకు గౌరవం ఇవ్వడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆమె ప్రకటించారు. రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కవిత ధ్వజమెత్తారు. పంట చేతికొచ్చినా రైతులకు పెట్టుబడి సాయం అందలేదని.. మృగశిర కార్తె ప్రారంభమైనా ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల కాలేదని మండిపడ్డారు. పెట్టుబడుల కోసం అన్నదాతలు మళ్లీ అప్పులు, తాకట్టుల వైపు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు ధాన్యం కొనుగోళ్లలో రవాణా భారాన్ని రైతులపైనే మోపడమే కాకుండా.. క్వింటాకు 6 కిలోల తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు వ్యవసాయ శాఖపై ఒక్క సమీక్ష కూడా నిర్వహించకపోవడం.. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మూడుసార్లు రైతు భరోసాను ఎగ్గొట్టారని, రుణమాఫీ కూడా పూర్తి కాలేదని.. కేవలం ఎన్నికల సమయాన్నే చూసి నిధులు విడుదల చేస్తున్నారని విమర్శించారు. రైతులు పోరాటాలు చేస్తేనే ప్రభుత్వం నిద్ర లేస్తోందని కవిత దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా ప్రాజెక్టులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని కవిత ఆరోపించారు. జిల్లాలో రిజర్వాయర్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని.. మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నల్లగొండకు కూడా నీళ్లు ఇవ్వాలని కోరారు. మరోవైపు అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తామన్న హామీ ఎటు పోయిందని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులే పెద్ద ఎత్తున అసైన్డ్ భూములను కొనుగోలు చేస్తున్నారని.. ఆ భూముల రక్షణ కోసం రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు. 'రైతు డిస్కం' పేరుతో ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసేందుకు, విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని హెచ్చరించారు. తెలంగాణ రక్షణ సేన అనే ఈ కొత్త పార్టీకి, ప్రజల పక్షాన నిలిచే తమ పోరాటానికి ప్రజలందరూ సలహాలు, సూచనలు అందించి మద్దతుగా నిలవాలని కవిత కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో 10 తీర్మానాలు ఆమోదించినట్లు కవిత తెలిపారు. రైతు డిస్కం వద్దని, యూరియా యాప్ తీసేయాలని, బకాయి పడ్డ రైతు భరోసా తక్షణమే అందించాలని, కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలని, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని, మూసీ నదిలో కాలుష్యాన్ని నివారించాలని, నిమ్మ, బత్తాయి రైతులకు అండగా నిలవాలని, పత్తి రైతుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవాలనపి, రైతు సమస్యలపై ఉమ్మడి కార్యాచరణతో భవిష్యత్ ఉద్యమాలు చేయాలని తీర్మానించారు.

# ఫ్యూచర్ సిటీని వంద శాతం రద్దు చేస్తాం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృధా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

# దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ డబ్బు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు. టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్-2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్-2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే సమావేశానంతరం సిఎం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల అనుమతులపై చర్చించారు. మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో రెండో దశ తదితర ప్రాజెక్టులపై చర్చించారు.

# కవిత టీఆర్ఎస్ పార్టీకి చిక్కులు

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే టిఆర్ఎస్ పేరుతో నమోదైన మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా టిఆర్ఎస్ పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భారీ సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవుతుండటంతో కవిత కొత్త రాజకీయ పార్టీకి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా లేదా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

మొదటిపేజీ తరువాయి

ప్లాన్ తయారు చేశామన్నారు. పుష్కరాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# నామినేషన్ తిరస్కరణ వ్యవహారం

మొదటిపేజీ తరువాయి

సనం ఈ కేసు విచారణకు ఆమోదించింది. మధ్యప్రదేశ్‌లో మూడు రాజ్యసభ సీట్ల కోసం జూన్ 18వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అయితే మంగళవారం అనూహ్య పరిణామం చోటుచేసు కున్నది. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అరవింద్ శర్మ అకస్మాత్తుగా మీనాక్షి నటరాజన్ పిటీషన్‌ను తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి జలక్ తగిలింది. మీనాక్షి అసంపూర్ణం గా డాక్యుమెంట్లు సమర్పించినట్లు అరవింద్ శర్మ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. తనపై కోర్టు కేసు ఉన్న విషయాన్ని ఆమె ఫామ్ 26లో పొందుపరచలేదని ఆర్వో తెలిపారు. 2025 అక్టోబర్‌లో హైదరాబాద్ కోర్టుకు నోటీసుకు నటరాజన్ స్పందించారని, కానీ ఫామ్ 26లో ఈ విషయాన్ని చెప్పలేదని రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు. తెలంగాణలో మీనాక్షిపై కేసు నమోదు అయ్యిందని బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జూన్ 8వ తేదీన నామినేషన్ ఫైలింగ్‌కు చివరి తేది. మంగళవారం రోజున ఆ పేపర్లను స్క్రూటినీ చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నాటరాజన్ తన నామినేషన్‌ను తిరస్కరించినందుకు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని ఆమె కోర్టును కోరారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరపనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. రాజ్యసభ ఎన్నికలు జూన్ 18న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ జూన్ 9వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు. మీనాక్షి నటరాజన్ ప్రస్తుతం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి) నుంచి తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు.

# మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

మొదటిపేజీ తరువాయి

గృహిణులను ఇబ్బంది పెట్టేలా ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీ వేదికగా మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తం గా జాతీయ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు చేపట్టాల్సిన ఉద్య మ కార్యాచరణపై ఏఐసీసీ సమావేశంలో చర్చించామని మహేశ్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మీనాక్షి నటరాజన్‌పై కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకం గా మహిళా అని కూడా చూడకుండా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహించారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.. దేశ చరిత్రలో ఇలా ఎప్పుడు జరగలేదని చెప్పుకొచ్చారు. బీజేపీ వినా శకర రాజకీయాలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# గాంధీభవన్ చేరుకున్న కామారెడ్డి పంచాయితీ

మొదటిపేజీ తరువాయి

చెలరేగింది. వీరిద్దరూ రెండు గ్రూప్‌లుగా విడి పోయి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. పార్టీకి నష్టం చేస్తున్నారంటూ షబ్బీర్ అలీపై చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు. అలాగే చంద్రశేఖర్ తనను తిట్టారంటూ షబ్బీర్ అలీ ఆరోపిం చారు. షబ్బీర్ అలీ ఫిర్యాదు మేరకు చంద్రశేఖర్ రెడ్డికి క్రమశిక్షణ కమిటీ నోటీసులు జారీ చేసింది. దీంతో ఈరోజు క్రమశిక్షణ కమిటీ ముందు చంద్రశేఖర్ హాజరయ్యారు. తనపై వచ్చిన ఆరోపణలన్నింటిపైనా లిఖితపూర్వకంగా క్రమశిక్షణ కమిటీకి వివరించారు. షబ్బీర్ ఆలీ తీరుతో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతోందని, ఆయన్ను పార్టీ బాధ్యతల నుంచి పూర్తిగా తప్పించాలని చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. రెండు రోజుల క్రితం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షబ్బీర్ అలీ ఆడియో వైరల్ అవుతోంది. దీనిపై కూడా క్రమశిక్షణ కమిటీకి చంద్రశేఖర్ రెడ్డి వివరణ ఇచ్చినట్లు సమాచారం.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా 889 పరీక్షా కేంద్రాలలో 3,98,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. 17 స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలలో జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తిచేసిన బోర్డు.. సకాలంలో ఫలితాలను ప్రకటించింది. విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఉపయోగించి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా తమ మార్క్స్ మెమోను సులువుగా చెక్ చేసుకోవచ్చు.

# కార్పొరేట్లకు కేంద్ర ప్రభుత్వం లొంగిపోయింది



- దేశ సంపదను కాపాడుకోవడానికి ఆగస్టు 10న జైల్ భరో ఉద్యమం.
- హామీలు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఇళ్ల ముట్టడి
- వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి. వెంకట్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మణుగూరు, జూన్ 11 : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పూర్తిగా లొంగిపోయిందని, దేశ సంపదను పరిరక్షించేందుకు ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పిలుపునిచ్చారు. విదేశీ, దేశీయ కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జైల్ భరో ఉద్యమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సీపీఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో మహాసభలు గురువారం మణుగూరులో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రామిక భవన్ నుంచి కిన్నెర కళ్యాణ మండపం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం దేవులపల్లి యాకయ్యనగర్‌లోని గుగ్గులోత్ ధర్మ ప్రాంగణంలో జరిగిన మహాసభల్లో బి. వెంకట్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా వేలాది గ్రామాలు, వందలాది కేంద్రాలు, జిల్లాల్లో వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డిసెంబరులో కర్ణాటకలో అఖిల భారత మహాసభలు, ఈ నెల 20, 21, 22 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని చెప్పారు. మోదీ ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేస్తూ దేశ వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తోందని ఆరోపించారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై కార్పొరేట్ ప్రభావం పెరుగుతోందని, ప్రజల ప్రయోజనాల కంటే కార్పొరేట్ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ల పెంపు, మహిళలకు ఆర్థిక సహాయం వంటి పథకాల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. హామీల అమలులో ప్రభుత్వం విఫలమైతే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నివాసాల ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులను పరిరక్షించే చట్టాలను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మతం మారిన ఎస్సీలకు రిజర్వేషన్లు రద్దు చేయాలనే విధానాలు అన్యాయమని, సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, పేదల హక్కుల సాధన కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ మహాసభల్లో వ్యవసాయ కార్మికుల సమస్యలు, పోడు భూముల హక్కులు, ఉపాధి, సంక్షేమ పథకాలు, ఆదివాసీల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, నిమ్మల వెంకన్న, గద్దల శ్రీనివాస్, సత్రపల్లి సాంబశివరావు, నరసింహారావు, కొమరం కాంతారావు, బొల్లం రాజు, నరేష్, పగిడేరు సర్పంచ్ కుంజా రాజు, మొకాళ్ల రమేష్, నెల్లూరు నాగేశ్వరరావు, దామల్ల వెంకన్న, కొడిశాల రాములు, పిట్టల నాగమణి, గౌరి, తోట పద్మ తదితరులు పాల్గొన్నారు.



# గోపు అయిలయ్య యాదవ్‌కు నివాళులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, జూన్ 11: ఇటీవల కన్నుమూసిన యాదవ కుల ప్రముఖుడు గోపు అయిలయ్య యాదవ్ సంతాప సభను శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ కుల పెద్దలు, కుల బాంధవులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అయిలయ్య యాదవ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సమాజ అభివృద్ధికి అయిలయ్య యాదవ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు మేకల శ్రీధర్ యాదవ్. గుంపుల ఓదెలు, మేకల సమ్మయ్య, ఎం.కే.యాదవ్, గుండబోయిన వెంకన్న, మేకల పెద్ద కొమురయ్య, అంబటి నరేష్, మెండే లింగయ్య, ఆవుల రాజేష్, కొమ్మ చందు, మేకల గోపాలకృష్ణ, గుండబోయిన సదన్, పున్నం యాదవ్, కావేటి మల్లేష్, ముస్కె శంకర్, ముస్కె లక్ష్మణ్, ఎల్క కొమురయ్య, మెండే పోశం, రాజం శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పరాకాష్టకు బిజెపి నీచ రాజకీయాలు : ప్రతిపక్షాల గొంతు నొక్కే కుట్రలు: జగ్గారెడ్డి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,జూన్11 : దేశంలో బీజేపీ నీచ రాజకీయం పరాకాష్టకు చేరిందని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు. భారత్‌లో ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేస్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. గడిచిన 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం.. విలువలను వదిలేసి, తీవ్ర దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణెళి దీనికి తాజా ఉదాహరణ అని అన్నారు. ఈ అప్రజాస్వామిక చర్యలను దేశ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని... బీజేపీ చేస్తున్న ఈ అన్యాయపు రాజకీయాలకు కాలమే సమాధానం చెబుతుందన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను అత్యంత అన్యాయంగా, నిబంధనలకు విరుద్ధంగా తిరస్కరించారని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో ఉన్న అసెంబ్లీ సంఖ్యాబలం ప్రకారం.. బీజేపీకి దక్కేది కేవలం రెండు రాజ్యసభ సీట్లు మాత్రమేనని.. కానీ.. ఎలాగైనా సరే కాంగ్రెస్‌కు దక్కాల్సిన రాజ్యసభ సీటును లాక్కోవాలనే కుట్రతోనే.. కావాలని మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలవలేక, ఇలాంటి దొడ్డిదారి రాజకీయాలతో ప్రతిపక్షాలను అణచివేయాలని చూస్తున్నారని మండిపడ్డారు జగ్గారెడ్డి. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ ను రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించిన సంగతి తెలిసిందే. మీనాక్షి నామినేషన్ తిరస్కరణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది కాంగ్రెస్. నామినేషన్ను తిరస్కరించిన రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అత్యవసర విచారణ జరపాలని కోరింది. మీనాక్షిపై తెలంగాణలో అసలు క్రిమినల్ కేసే లేదని, కేవలం కోర్టు నోటీసు మాత్రమే ఉందని పిటిషన్లో పేర్కొంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పిటిషన్ పై విచారణకు అంగీకరించింది సుప్రీంకోర్టు.



# మహిళల అభ్యున్నతికి ఏఎండీఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

- మహిళల ఆర్థిక స్వావలంబనకు శిక్షణ కార్యక్రమాలు దోహదం
- డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి–కొత్తగూడెం, జూన్ 11 : మహిళల అభ్యున్నతి, ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్న ఏఎండీఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సహకార సంఘం అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదిల్ నేతృత్వంలోని ఏఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న బ్యూటీషియన్ శిక్షణా కోర్సు ప్రారంభ కార్యక్రమం గురువారం కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్వాల శ్రీనివాసరావు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల సాధికారత, ఉపాధి అవకాశాల పెంపు కోసం స్వచ్ఛంద సంస్థలు మరింత ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు వృత్తి నైపుణ్యాలు అందించడం ద్వారా వారు ఆర్థికంగా ఎదగడంతో పాటు కుటుంబ అభివృద్ధికి కూడా తోడ్పడతారని పేర్కొన్నారు. ఏఎండీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆదిల్ సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి మహిళలకు ఉచిత శిక్షణ అందించడం అభినందనీయమని కొనియాడారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మహిళలు శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఏఎండీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చలేక కేంద్రంపై నిందలా

## కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ డికె అరుణ



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబ్‌నగర్, జూన్ 11 : రాష్ట్ర ప్రభుత్వం పనులు చేయలేక కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ పార్టీ నేతలను బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. గురువారం మక్తల్‌లో ఎంపీ డీకే అరుణ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రహదార్లు, అంగన్వాడీ కేంద్రాలు, భవనాలు, బాలింతలకు, గర్భిణీలకు కేంద్ర ప్రభుత్వమే పౌష్టిక ఆహారం అందిస్తుందన్నారు. ఈ రెండున్నర ఏళ్లలో ఏ ఒక్క పెండింగ్ పనులు చేయలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రాంతాల మధ్య విద్వేషాలు, సెంటిమెంట్‌తో మాయమాటలు చెప్పి అధికారంలో వచ్చాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు మరొక్కసారి గారడి మాటలతో అబద్ధం చెప్పి అధికారంలో వచ్చాడని మండిపడ్డారు. రెండు తులాల బంగారం, మహిళలకు రూ.2 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదంటూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంపీ నూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత చేసిన అభివృద్ధి ఏమిటని ఆ పార్టీ నేతలను ఈ సందర్భంగా నిలదీశారు. రేవంత్ రెడ్డి సర్కార్ చేసిన అప్పు ఎంతో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కొడంగల్‌లో రోడ్లు వేస్తే సరిపోదని.. రాష్ట్రమంతా వేయాలన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారని ఆరోపించారు. ఇంటి జాగా లేని వారికి స్థలం ఇచ్చి ఇల్లు ఇస్తామన్న హామీ ఏమైందంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. దేశంలో అధిక కాలం ప్రధాన మంత్రి పదవి చేపట్టి ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారన్నారు. దేశాన్ని అన్ని రకాలుగా బీజేపీ అభివృద్ధి చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అందుకే దేశ ప్రజలు మూడోసారి బీజేపీకి అధికారాన్ని కట్టబెట్టారని డీకే అరుణ చెప్పారు.





# అప్పులతో కాలక్షేపం చేసిన కెసిఆర్

## మంత్రి వివేక్ ఘాటు విమర్శలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)


సిద్దిపేట, జూన్ 11 : కేసీఆర్ హయాంలో ఇష్టమొచ్చినట్లుగా అప్పులు చేశారని మంత్రి వివేక్ వెంకటస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శిలాఫలకాలు వేయడమే తప్ప.. నిధులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. గురువారం అక్బర్‌పేట భూంపల్లి మండలం నగరం రామలింగేశ్వర ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడారు. కాంగ్రెస్‌ది పేదల ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. సిద్దిపేటకు పదివేల ఇళ్లు ఇచ్చామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు 50 శాతం వరకు స్లాబ్ లెవల్‌కు వచ్చాయని మంత్రి వివేక్ వెంకటస్వామి వివరించారు. ఎవరైనా ఇళ్లు లేని వారు కట్టుకుంటామని చెబితే.. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని స్పష్టం చేశారు. 200 యూనిట్ల కరెంట్ ఫ్రీగా ఇస్తున్నామని వెల్లడించారు. రూ.300 కోట్లు తెలంగాణ ఆర్టీసీకి కేటాయించామని వివరించారు. సిద్దిపేట జిల్లాకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకొచ్చారు. అర్హులైన వారికి కొత్త పింఛన్లు ఇస్తున్నామని అన్నారు. స్కూల్ పిల్లలకు ఫ్రీ బ్రేక్‌ఫాస్ట్, ఇంటర్‌మీడియట్ విద్యార్థులకి మధ్యాహ్న భోజనం ఫ్రీగా అందజేస్తున్నామని అన్నారు. రెండు రోజుల్లో ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామని కలెక్టర్ అన్నారని చెప్పారు. రాష్ట్రంలో సరిపోయినంత యూరియా ఉందని.. కొరతలేదని చెప్పుకొచ్చారు. ఎకరాకు రెండు బస్తాల యూరియా రైతన్నలకు ఇస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి



# బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభించిన బాజిరెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిజామాబాద్, జూన్ 11 : బీఆర్ఎస్ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని బీఆర్ఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బాజిరెడ్డి గోవర్ధన్ కోరారు. నిజామాబాద్ జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండలంలో గురువారం బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అధ్యక్షతన జరుగుతున్న ఈ కార్యక్రమానికి సభ్యత నమోదు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి వీజీ గౌడ్, బాన్సువాడ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జి తోట ఆగయ్య పాల్గొన్నారు. కాగా రుద్రూర్, కోటగిరి, పోతంగల్ మండలాలకు సంబంధించిన గులాబీ పార్టీ కార్యకర్తలతో ఈ సమావేశం నిర్వహించారు.



# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

## భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, తీర్థప్రసాదాల పంపిణీ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, జూన్ 11 : పాల్వంచలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో గురువారం అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర విశేష సేవలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**నేడు నందీశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకం:**

దేవస్థాన ఆవరణలోని శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రదోషకాలాన్ని పురస్కరించుకుని సాయంత్రం 5.30 గంటలకు శ్రీ నందీశ్వరస్వామికి పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామార్చన, నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.

**ఈ నెల 13న రుద్రహోమం, శనీశ్వరునికి తైలాభిషేకం:**

మాసశివరాత్రి సందర్భంగా ఈ నెల 13వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆలయ యాగశాలలో రుద్రహోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈ హోమంలో పాల్గొనే భక్తులు రూ.1,516 చెల్లించి గోత్రనామాలు నమోదు చేసుకుని పాల్గొనవచ్చని దేవస్థానం వెల్లడించింది.అదే రోజు శనిత్రయోదశిని పురస్కరించుకుని శనీశ్వరునికి ప్రత్యేక తైలాభిషేకం నిర్వహించనున్నారు. జన్మనక్షత్ర, నామదోషాలు, గ్రహబాధల నివారణ కోసం భక్తులు ఈ పూజల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి కోరారు. పూజా కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం భక్తులు దేవస్థాన కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# ఫీల్డ్ ఆఫీసర్‌ను తొలగించాలంటూ గిరిజనలు ధర్నా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కొమురం భీం, జూన్ 11 : కొమురం భీం జిల్లా జైనురు మండల కేంద్రంలోని ఎస్బీఐ ఫీల్డ్ అసిస్టెంట్‌ను వెంటనే తొలగించాలని ఆదివాసి సంఘాల సార్ మేడిలు గురువారం బ్యాంక్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్లవాయి సార్ మేడి గీడమ్ గణపత్ మాట్లాడుతూ గత ఆరునెలలుగా గిరిజన రైతులకు క్రాప్ లోన్ల విషయంలో స్థానిక బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్ ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆరోపించారు. వివిధ కారణాలను సాకుగా చూపిస్తూ క్రాప్‌లోన్లను అడ్డుపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సార్ మేడిలు ఆత్రం అనంతరావు, ఆదివాసి సంఘాల నాయకులు మేశ్రం సేకు, కొడప ఆనందరావు, మడవి నాగరావ్, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో ఈనెల 20న జాతీయ లోక్ అదాలత్

- పెట్టి కేసులు, మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులకు
- తక్కువ జరిమానాతో పరిష్కారం
- ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎస్‌హెచ్‌ఓ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మణుగూరు, జూన్ 11 : మణుగూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సూచించారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రాజీ ద్వారా పరిష్కరించదగిన కేసులతో పాటు పెట్టి కేసులు, మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులకు సంబంధించిన వ్యక్తులు జాతీయ లోక్ అదాలత్‌లో హాజరై తక్కువ మొత్తంలో జరిమానా చెల్లించి తమ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. శుక్రవారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు ఎప్పుడైనా కోర్టుకు వచ్చి జరిమానా చెల్లించే అవకాశం కల్పించబడిందని తెలిపారు. సంబంధిత వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పెండింగ్ కేసులను ముగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం కోర్టు కానిస్టేబుళ్లను 98496 71682, 87126 82092 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# అల్లీపూర్‌లో వడ దెబ్బతో రైతు మృతి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



పెద్దపల్లి, జూన్ 11 : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన రైతు వడ దెబ్బతో మృతి చెందాడు. వివరాలలోకి వెళితే అల్లీపూర్ ఎస్సీ కాలానికి చెందిన గసిగంటి రమేష్(48) అనే వ్యక్తి గురువారం ఉదయం గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కరవు పని కి వెళ్ళాడు. తన పొలంలో మొలకలను అలికడం జరిగింది. సాయంత్రం వేళ ఎస్సీ కాలనీ జండ గద్దె సమీపంలో అస్వస్థతకు గురై కుప్పకూలిపోయాడు. దాంతో స్థానికులు హుటాహుటిన సుల్తానాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రమేష్ మృతి చెందాడని ని డాక్టర్లు తేల్చి చెప్పారు. మృతునికి బార్య,ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. స్థానికంగా అందరితో కలిసి ఉండే రమేష్ మృతి చెందడం తో అతని కుటుంబ సభ్యులు, స్థానికులు బోరున విలపించారు.రమేష్ మృతి తో గ్రామం లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఏటా 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

## సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ నేతల సూటి ప్రశ్న

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11 : రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని అబద్దా లతో కాలం గడిపారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ విమర్శించారు. గడిచిన రెండేళ్లలో ఉద్యోగ నియమకాలపై ముఖ్యమంత్రికి సవాలు విసిరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డి సుధీర్ రెడ్డి, మాదవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ రాజుతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో ప్రతి ఏటా 2 లక్షల ఉద్యో గాలు ఇస్తామని రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులందరూ నిరుద్యోగులకు హామీ ఇచ్చారని, నేటికి కేవలం 12 వేల 600 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇచ్చిన నోటిఫికేషన్లను మాత్రమే భర్తీ చేశారని ఆరోపించారు. 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు రుజువు చేస్తే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేస్తామని, దమ్ముంటే మీరు రాజీనామా చేయాలని ముఖ్యమంత్రికి డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నగరానికి దూరంగా ఫార్మాసిటీ కోసం స్థలాన్ని ఎంపిక చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఆనవాళ్లు కనిపించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మాసిటీ స్థలంలో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి పూనుకున్నారని వెల్లడించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సెక్రటేరియట్, కమాండ్ కంట్రోల్ రూం , కేబుల్ బ్రిడ్జితో పాటు అనేక నిర్మాణ పనులను కేసీఆర్ చేపట్టారని గుర్తు చేశారు.

Printed, Published and Owned by **KORUKANTI MANIDEEP PATEL,** Printed at SRI BALAJI PRINTING PRESS, H.No. 4-4-/85, Thilak Road, Karimnagar, Telangana - 505001 and Published at H.No.2-6-242, Ist Floor, Bus stand to Wesly Church Road, Mukarampura, Karimnagar, Karimnagar (Dist.), Telangana-505001, Editor: **GOLI SAMMI REDDY.** RNI.No.TELTEL/2010/35941. Cell: 9394322782, email: prajalakshyam@gmail.com